REGD N No 45
M 3813

కమ్యూనిస్టులు
కాం|గెసు
గ్రంథకర్త:- పి.సి.జోసి
వెల- 0-4-0 మాత్రి
దొరకుస్థలము:-
మాడపాటి బుక్కుడిపో
సుల్తానుబజారు
హైదరాబాదుదక్కను

విడిపత్రిక ౦-౨-౦

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు అర్థవార జాతీయ పత్రిక

సంపుటము ౧౯ ● హైద్రాబాదు దక్కన్ తా. శ. ౧౯౬౬ తారణ నం. పుష్య శు. ౧౪ (౨౮-౧౨-౧౯౪౪) గురువారము ● సంచిక ౯౪

నిజాంరాష్ట్ర ఆంధ్రసారస్వతపరిషత్తు ద్వితీయమహాసభ

శ్రీ ఉదయరాజు రాజేశ్వరరావుగారి
ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసము

ఓరుగల్లు

ఆంధ్రసామ్రాజ్యమునకు ఆంధ్రశిల్పమునకు ఆంధ్రశరాత్రమునకు ఆంధ్రసంస్కృతికి క్రీడారంగమై విలసిల్లిన మాహేశ్వరీ శిలా నగరమందు పరిష్కృత్యర్థ తనయ్క చెలోత్సవ మొనరించుకొనుట విక్కిలి సముచితము శోభాయమానము మేయుత్సవ సందర్భమునందు రాష్ట్రమందలి విభిన్నప్రాంతములనుండి యీతీకాలమున ప్రయాణకష్టములను సహించి మాకట్టులెందున కరుదెంచి యీ సభను సాహితీ సంపన్ను లెంతరించి మీయందరకు మాయాహ్వాన సంఘపక్షమున సుస్వాగత మొసగుచున్నాను ఆహారపదార్థముల సేకరించుకొనుటకు నిర్బంధించబడినయీ కాలమున మాయాతిథ్యమునందు లోటుకలిగినచో మన్నింపవలసినదిగా ప్రార్థనము... [illegible] నిజాంరాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించి రెండు సంవత్సరములైనది. ఇది ద్వితీయ మహాసభ పరిషత్తునకు ... ఆంధ్రభాషా సేవ ... [illegible]

ఒక్క విషయము చెప్పక తప్పదు. ... ఇతర రంగములందు విభేదములుండవచ్చును. కాని వాఙ్మయ క్షేత్రము మాత్రము శారదా సదనము. పూజామందిరము అని మనము గ్రహింపవలయును. ... భాషా సేవకుల పరమ ధర్మము. కావున సాహిత్యమెల్లప్పుడును స్వేచ్ఛా వాతావరణముతో పాటు అంతర్జాతీయ సౌజన్యము ... దృష్టియందుంచుకొనుడు.

ఆంధ్ర సాహితీ రంగమున నిజాం రాష్ట్రము ... నిజాము రాష్ట్రమునకు ఓరుగల్లు నాయక మణియై శోభిల్లినది. ... గ్రంథకారులు ... భారతీయ సాహిత్యమునందు అగ్రగణ్యములగు గ్రంథములు భారత భాగవత రామాయణములు ... [illegible]

ఒకమారు మీ దృష్టిని ఆంధ్ర వాఙ్మయ చరిత్రమువైపు మరల్చుడు ఆ సారస్వత సౌధమును నిర్మించిన శిల్పులలో నెందరు మన ప్రాంతమువారలో ... భాగవత ... బమ్మెర పోతనామాత్యుడు ... ఓరుగల్లు ... రంగనాథ రామాయణమును ద్విపద గ్రంథముగ రచించిన గోన బుద్ధారెడ్డి మన రాష్ట్రమునందలి ... సోమనాథుడు ... పాల్కురికి ... మార్కండేయ పురాణమును రచించిన మారన ... [illegible]

... కాకతీయ ... రాజులు ... [illegible] ... సాంఖ్యాయనము ... ప్రతాపరుద్ర ... కవి ... [illegible]

ఇంతవరకు నివేదించినదానిని బట్టి ... ఆంధ్ర సారస్వత ... [illegible]

యుద్ధ పరిస్థితి

జర్మనులు బెల్జియములో ౫౦ మైళ్ళపైగా మిత్రసైన్యములను నెట్టివేసినారు. అమెరికను సైన్యాలకు అపార నష్టము కలిగింది. అందుపై తీవ్రముగా గొప్పగా ప్రయత్నాన్ని చేకూర్చుతూ వున్నారు. కాస్త జర్మనుల ఉద్యమాన్ని అరికట్టినామని అంటున్నారు జర్మనులు యీదాడిలో చాలా పెద్ద టాంకులను కొత్త రకపు తుపాకులను ఉపయోగిస్తున్నారని అంటున్నారు.

గ్రీసులో ఇంగ్లీషు సైన్యానికి గ్రీకు ప్రజాకర దళాలకు సంఘర్షణలు జరుగుతూనే వున్నవి. ఇంగ్లండులో లేబర్ వర్గమువారు తీవ్రముగా అసమ్మతిని ప్రకటిస్తూనే వున్నారు. గ్రీకుదేశము వారు ప్రజా పక్షాన ప్రభుత్వాలతో పోరాడుతున్నా రన్న కలలు తీసి తోమూ అని వారంటున్నారు అటు చైనాలో కమ్యూనిస్టులకు చాంగ్‌కైషేక్ చేతుల కలిపి నారన్నమాట అబద్ధమైనది. కమ్యూనిస్టులు సమానాధికారాలు కోరినారు - ఆధీనులు కాదని వీరన్నారు. కమ్యూనిస్టుల బలం ఎంతో చదరపు మైళ్ళలో ఉన్నది? మూడు కోట్ల మైళ్ళలో ఉన్నవి అని చాంగ్‌కైషేక్ పార్టీవారంటున్నారు. తమకు అమెరికా ఇంగ్లండు ఆయుధాలను సప్లయి చేస్తే యింకా బాగా పోరాడి తీరుతామని అంటున్నారు.

విమానములను రక్షాలను జర్మనులు ఇంగ్లండుపై వేస్తున్నారు గతవారము మాంచెస్టర్ నగరముపై వేసినట్లు వారన్నారు అక్కడ అనేకులు చచ్చినారని అంటున్నారు.

గ్రీసులోని ఏథెన్సు నగరానికి చర్చిల్ స్వయముగా వెళ్ళినాడు అక్కడ పరిస్థితులను చక్కబెట్ట దలచినారు.

బొగ్గు పన్ను

హైద్రాబాదు ప్రభుత్వమువారు నేలబొగ్గుపై టన్నుకు నాలుగణాల ప్రకారం పన్ను విధింపు చేసినారు ఆ విధంగా ఏటేట లక్షల రూపాయల ఆదాయం వస్తున్నది - దాన్ని అక్కడ పని చేసే కూలీల సౌకర్యాలకు వినియోగిస్తున్నారట.

రంగవివాహాలట!

హైద్రాబాదులో ఒకేనాడు రంగ పెండిండ్లు అయినవి ఈ వార్తను ౧౦ దినాలనాడు ఆంధ్రప్రభలో ఎవరో వ్రాసి ప్రకటించినారు ఎందుకైనవంటే ప్రభుత్వమువారు పెండ్లి చేసుకొన్న నూతన దంపతుల ... రూపాయల బహుమానం ... ఇచ్చునట్లు ... ఆ వార్త ... [illegible]

అప్పుడు వినబడుతున్నదంటే ఆంధ్ర ప్రభ వార్త ఆరెవియా రాత్రి కథ కల్పించిన మనకు ఇంటిక.
(ఒక ఫోటో బ్రహ్మచారి నారద)

మహబూబు నగరు జిల్లాలోని నారాయణ పేటలో హరిజన వాడలో గుడిసెలంటుకొన్నవి యీ అగ్నిని స్థానిక స్వయంసేవకులు ... ఆర్పినారు ... అన్ని నష్టపడిన ... సమాజ మంత్రి ఆలోచిస్తున్నాడు

... ...

సర్కారీ విద్యాశాఖ ఔరంగాబాదులో ౧౯౪౫ ఫిబ్రవరి ౧, ౫ తేదిలలో ఔరంగాబాదు సూబే దారుగారి అధ్యక్షతలో జరుగును. ఆజిల్లా తాలూకాల అహ్వానసంఘాధ్యక్షుడు

... ...

సర్కారీ కచ్చేరీలలో సంబంధములేని ప్రస్తావనలు ప్రతికచ్చేరీలలో ... ఎక్కువగా ... హైద్రాబాదు ప్రభుత్వము వారు నిషేధించినారు.

నిన్నటి ... బర్మాయుద్ధము ... [illegible] ... సుస్వాగత మొసంగుచూ విరమించుచున్నాను.

ఫ్రూఫ్‌రీడర్ కావలెను

గోలకొండ పత్రికాలయం

దుండగాలు

(స్వ. వి.) ౨౨-౧౨-౪౪

మహబూబునగరముజిల్లాలో నిదినం ఆరబ్బుల దుండగాలు హెచ్చుచున్నవి. మల్లి గతవారము పోలకంపల్లి యిద్దరునున్న మాలిపటేలు రోజు కార్యార్థము మహబూబునగరు పోగా, గ్రామం మార్గమధ్యమున, పగలు సూదనజాము కొక్కులు ఆరబ్బు తప్పతాగి మత్తులోయుండి యిద్దరు మాలి పటేలుకు ... అన్యాయముగా ఆరబ్బు మాలిపటేలును, వందరూపాయల ... అయినని యివ్వమని నిర్బంధపెట్టుచు కత్తితో మాలిపటేలును పొడిచి పారిపోయెను. పటేలు చేతిపై బలమైన గాయమైనది.

అఖిలనిజాం ప్రాంతీయ వైద్య సభాపతి

ఎస్. లింగప్ప శాస్త్రిగారికి

ఈ వైద్యసభ పేరుతో అచ్చువేయబడిన కరపత్రము చూచుట సంభవించినది అందులో సభాపతిగా మీరును ప్రధానమంత్రిగా ఆగ్నేశ శర్మగారును ఉపమంత్రిగా డి. పురుషోత్తమ స్వామిగారును కోశాధిపతిగా శ్రీ బసవయ్యగారును కార్యనిర్వాహక సమితిగా ... ప్రకటింపబడినవి. ఈ వైద్యసభ యుత్పత్తినిగురించియు ఎన్నికలనుగురించియు స్థానిక ఆయుర్వేద వైద్యులు ప్రజలు పలువురు పలువిధములుగా చెప్పుకొనుచున్నారు. గనుక సంశయములను వారించుటకొరకు ఈక్రింది విషయములను సమాధానము మీరు యీ పత్రికలో ప్రకటింపగోరుచున్నాను

౧ "అఖిల నిజాం ప్రాంతీయ" మనగా నిజాం రాష్ట్రమున కంతటుకుని అర్థమిచ్చుచున్నది మీ యుద్దేశమున్నూడా అంతేనా?

౨ వైద్యసభ యనగా ప్రత్యేక ఆయుర్వేద వైద్యులకొరకా? ఆయుర్వేద యూనాని అల్లో పతి హోమియోపతి వైద్యులందరికొరకా?

౩ అఖిల నిజాం ప్రాంతీయ వైద్యసభా స్థాపన యెప్పుడు, ఎవరెవరిచే ... జరిపిన మహాసభా సమావేశము ఎప్పుడు ఎక్కడ జరిగినది?

౪ అట్టి మహాసభా సమావేశమునకు ముందుగా అహ్వానములు నిజాంరాష్ట్రమందలి వివిధ ప్రదేశములందున్న వైద్యులెందరికి పంపబడినవి? స్థానిక వైద్యులెందరికి పంపబడినవి? ఏయే వార్తాపత్రికలలో అహ్వానప్రకటనలు వేయబడినవి?

౫ అట్టి మహాసభా సమావేశమునకు ఏయే ప్రాంతీయ వైద్యులెందరువచ్చిరి?

ఇట్లు
పుండరీకం అనంత రెడ్డి
రిజిస్టర్డు ప్రాక్టీషనర్ ఆ. డిగ్రీ
మెదక్ (గంజాము)

ఇటీవల తిండిసభలో హైద్రాబాదు ... ఆర్థికమంత్రి ఇట్లన్నారు- బయటికి పప్పు ధాన్యాలు ఎగుమతి చేసినందున ఒక సంవత్సరములో హైద్రాబాదు ... ఆదాయము వచ్చినది. ఈ పైకాన్ని ప్రభుత్వం రైతుల మేలుకొరకు వినియోగింతురు

... ...

క్రిస్మస ప్రత్యేక బహుమతి

క్రిస్మస్ పండుగ బహుమతుల కొరకు తాజా మరియు అందమైన డబ్బాల ప్యాకింగ్ చేయబడియున్నవి. ఇవి ఒకపర్యాయము మీరు ఉపయోగించిన రోజుల ఎప్పుడు మిఠాయిలను ఆకర్షించుచుండును

ఈ ప్యాకెట్లు బహుమతికొరకు గూడా ఉపయోగపడును ఖాళీడబ్బాలను ఉపయోగించుట తమకు అనుమాన మైనది. ఒక పర్యాయము మీరు గూడ ప్రయత్నించండి.

మగజనస్వరాత్

పాఠక స్థలము

మోజం జాహిమార్కెట్
Khan and Sons

రాజా బహద్దరు వెంకట రామారెడ్డిగారి ప్రారంభోపన్యాసము

(ని. రా. సారస్వత పరిషత్తుయొక్క ద్వితీయ మహాసభను ప్రారంభిస్తూ శ్రీరాజాబహద్ధరు వెంకట రామారెడ్డిగారిట్లు ఉపన్యసించిరి)

సభాసదులారా,

ఈమహాసభ తెనుగు సారస్వతమును ప్రోత్సహించునట్టిది. ఇట్టిమహాసభకు అధ్యక్షులు, ఉపన్యాసకులు, కార్యకర్తలు, పండితులైనవారును భాషకు సేవచేసినవారు అయియుందురు ఈ సమావేశమును ప్రారంభించువారుకూడ పండితులై, మాతృభాషకు సేవచేసినవారు అయి యుండవలయును. దీనికి విరుద్ధముగా, నావంటివానిని ఈకార్యమునకై పరిషత్తు కార్యకర్తలు ఏర్పరచినారు. నేను పండితుడనుకాను. పుస్తకములు వ్రాసి సేవచేసినవాడనుకాను. ఇట్టి సామాన్యునికి ఇంతటి గౌరవము ఇచ్చుట నాయందు మీకందరికి గల అభిమానమే కారణము కాని నాయోగ్యతకాదు. కనుక నేను నాకృతజ్ఞత తెలుపుకొనుచున్నాను.

కొంతకాలమునుంచి మన రాజ్యములో ఆంధ్రభాషకు ఎక్కువ ప్రచారము కలుగుచున్నది. గ్రంథములు వ్రాయువారు పత్రికల నడపువారు ఎక్కువ అగుచున్నారు. ఈసత్కార్యమును ఇంకను ఎక్కువగా చేయించి తెలంగాణాలో అన్నిచోట్ల జనులలో మాతృభాషాభిమానము కలిగించవలయునను గొప్ప ఉద్దేశ్యముతో పని ప్రారంభించిన ఈపరిషత్తు మెచ్చుకొనదగినది. ఇట్టి పట్టుదలతోనే ముందు పనిచేసిన పక్షమున ఆంధ్రభాషకు మనరాజ్యములో మంచి వ్యాప్తి కలుగగలదు.

మహాఘనతవహించిన మన ప్రభువు ఆలాహజరత్ గారు రాజ్యంలో ఉన్నట్టి అన్ని భాషలు వృద్ధిపొందవలెనను ఉదారభావముకల సజ్జనులు. ఉస్మానియా విశ్వవిద్యాలయము ద్వారా ఆంధ్రభాషకు తగిన అనుకూలములు కలిగించుచునేయున్నారు. అయినప్పటికీ రాజ్యములో వాడుకయందున్న భాషలు చాల ఉన్నందున ప్రభుత్వమువారు చేయుదానికంటె ప్రజలు తమ తమ భాషలకొరకు ఎక్కువ పనిచేయవలయును,

తెలంగాణములో ప్రసిద్ధికల ఆంధ్రసంస్థానములు మన పండితులను సన్మానించుచు శక్తికొలది పనిచేయుచున్నవి. చిరకాలమునుండి గద్వాల సంస్థానమువారును వనపర్తి సంస్థానమువారును ప్రతి సంవత్సరము విద్వాంసులను పోషించుచున్నారు. ఇతర సంస్థానములు— కొల్లాపురము మొదలగునవికూడ విద్యాసంస్థలను పోషించుచు కీర్తిగాంచుచున్నవి. కనుక మన పరిషత్తు ఆంధ్రసంస్థానముల మహారాణీలవలనను, మహారాజులవలనను ఉదారముగా పోషింపబడగలదని నేను నమ్ముచున్నాను, పూర్వకాలమున ప్రసిద్ధిచెందిన ఆంధ్రరాజ్యములకు చిహ్నములుగా నేటికాలమున మిగిలియున్న మన సంస్థానములు పరిషత్తునకు ధనసహాయము చేయుటకు సందేహించరని నేను బాగుగా ఎరుగుదును.

మన పరిషత్తు సేవయొక్క వివరములు తెలిసిన తరువాత మన ప్రభుత్వమువారుకూడ ఈ సంస్థకు తప్పక సహాయపడెదరు. పరిషత్తు పరీక్షలను కాలక్రమమున వారు అంగీకరించి గౌరవింతురని నాకు విశ్వాసమున్నది.

దేశములోని ధనవంతులగు వర్తకులు, దొరలు పరిషత్తును పోషించవలయును. ఆంధ్రపారశాల కొరకు లక్షరూపాయల నిధిని ఏర్పరిచిన శ్రీ చందా కాంతయ్యగారి వంటివారు దేశమున ఇంకను అనేకులు వెడలవలెను. అట్టివారు ఈ వరంగల్లులోనే యున్నారని తలచుచు వారి నామములు బయలు పడుచుటకై ఎదురుచూచుచున్నాను-

పరిషత్తు ప్రయత్నములు జయప్రదములు కావలయునని మనఃపూర్వముగా దైవమును ప్రార్థించుచు మహాసభను ప్రారంభించుచున్నాను-

---

భీతికొల్పు జబ్బును నిర్మూలముచేయుటకు

ట్రేడ్-మార్కు రిజిస్టర్డు

మలేరియా జాండు

మలేరియా మిక్స్చర్ ఉపయోగించుడు

దీనిని వాడుటచే శీఘ్రకాలములో ఈవ్యాధి సమూలముగా నివారణయగును

జాండుఫార్మసీ వర్క్సు లిమిటెడు - బొంబాయి

హైదరాబాదు విజెంట్లు
డి. జె. పారి అండు కో —సికింద్రాబాదు (దక్కన్)

శ్రీ గణపతి ఔషధాలయం

చేబ్రోలు, గుంటూరు జిల్లా (బ్రాంచి వీరాం)

శాస్త్రోక్తముగాను, సమ్మకముగాను, అనుభవపూర్వకముగాను తయారుచేయబడిన, సమస్త ఆయుర్వేదఔషధములు విక్రయమునకు [illegible] చాన్నగాను, కలవు. జాబితా ఉచితము. ప్రతి ఊరికి ఏజంట్లు కావలయును వివరములకు వెంటనే వ్రాయుడు,

డా॥ పూర్వళ్ల పాపయ్య

శ్రీగణపతి ఔషధాలయం, చేబ్రోలు గుంటూరుజిల్లా

గుమాస్తాసంఘ ప్రథమ వార్షికోత్సవము

శ్రీ రావి నారాయణరెడ్డిగారి అధ్యక్షత

సూర్యాపేట [illegible]

నేడు శ్రీ రావి నారాయణరెడ్డిగారు శ్రీ వి. ఆళ్వారు స్వామిగారు శ్రీ డి. వెంకటేశ్వరరావుగారు సూర్యాపేటకు వచ్చిరి మహాసభ సాయంత్రం ౭ ఘంటలకు ప్రారంభమయింది ఆహ్వాన సంఘాధ్యక్షులైన శ్రీ డి. రఘువేంద్రరావుగారు ఉపన్యసించిరి సభను శ్రీ ఆళ్వారుస్వామిగారు ప్రారంభించిరి

మహాసభాధ్యక్షులైన శ్రీ రావినారాయణరెడ్డిగారు ఇట్లుపన్యసించినారు నాకుగుమస్తా ఉద్యమంతో ఎక్కువ సంబంధము లేకున్నా సూర్యాపేట గుమస్తాల సేవా దీక్షగాంచి అధ్యక్షత వహించుటకొప్పుకొన్నాను సభకు అన్ని వర్గాలవారు ముఖ్యముగా సాహుకార్లు వచ్చినందుకు కృతజ్ఞులు ఇతరులవలె గుమస్తాలుకూడ కష్టజీవులే వారికి జ్ఞానమనకరం సంఘం స్థాపించుకోవటం వారి ప్రాథమిక హక్కు

కార్మికులు రైతులు వర్తకులు జాగీర్దార్లవలె గుమస్తాలు కూడ ఈ సంఘం ద్వారా అభివృద్ధి పొందుతున్నారు ఈ పరిస్థితుల లో వర్తకులు అగౌరవ ప్రదమైన జీవనం గడుపుచున్నారు మనదేశములో పరిశ్రమాభివృద్ధికి [illegible] చాల పరిమిత నియమరూపంగా చేసుకోవాలి దేశాన్ని కరువు [illegible] జ్ఞానాభివృద్ధి దేశసేవ ఎంతో అవసరం వర్తక సోదరుల గుమాస్తా సంఘ విషయములో [illegible] చెస్తారనే అభిప్రాయాలు వదలుకోవాలి దేశపరిస్థితి దృష్టియందు ఐకమత్యముతో స్వాతంత్ర్యము సంపాదించు ప్రయత్నం చేయాలి గుమాస్తాలేమయినా తప్పుపోవనడిస్తే వారికి తెలియజేసినచో సక్రమమైన దారిలోనడుస్తారు వారిసమస్యలు వర్తక సోదరులు పరిష్కారంచేయాలి [illegible] ఆర్థిక సంక్షోభ దినాలలో సమ్మెకాని ఇతర ప్రతిష్టంభన కాని లేవద్దు న్యాయమైనకోరికలకై [illegible] సామాన్యంగా గుమాస్తాల జీతాలు తక్కువగా యుంటాయి ఆరోగ్యానికి ఇతర జీవితావసరాలకు విపరీతంగా ధరలుంటాయి కావునవారి [illegible] ఉన్నది గుమాస్తాలను ఇంటిపనులకు ఇతరపనులకు ఉపయోగించుట విచారం ఆరోగ్యం బాగుండి ఎక్కువపనిచేయాలన్న సెలవులు విశ్రాంతి యవసరం

ఆంధ్రమహాసభ ప్రస్తుతం జమీందారీ విధాన వ్యతిరేకసంస్థ జమీందారీ విధానవ్యతిరేకంగా పనిచేసే ఏపార్టీయైన తీర్మానాలను అనుసరించి నడిచేవీలున్నది మేము ఒక పార్టీ మెజారిటీలో యుండవచ్చును [illegible] పార్టీ మెజారిటీలో యుండవచ్చును అదివిషయం ఆంధ్రమహాసభలో కమ్యూనిస్టులుండకూడదని సిద్ధాంతం [illegible] తర్వాత జిల్లాఆంధ్రమహాసభ కార్యదర్శిగారగు శ్రీ డి. సుబ్బరావుగారు ఉపన్యసించిరి

అంగీకరింపబడిన తీర్మానాలు

౧ ప్రతిదినము విరామములేకుండా పనిచేస్తూ ప్రతి అమావాస్యకు మాత్రమే గుమస్తాలు సెలవు పొందుచున్నారు దీనిబట్టి నెలరోజుల కొకసారి మాత్రమే వారికుటుంబ వ్యవహారాలు చక్కబెట్టుకొను [illegible] జ్ఞాన అభివృద్ధికి వ్యవధి చాలక ఇబ్బంది పడుచున్నారు యింతేగాక వారిఆరోగ్యమును దృష్టిలో పెట్టుకొని చూచినప్పటికి కనీసం ప్రతి శుక్రవారం గుమస్తాలందరకు సెలవుదొరకట అవసరం అని ఈసభవారు గుర్తించుచు యిప్పుడు మార్కెటు గుమాస్తాకు ప్రతిశుక్రవారం సెలవు యిచ్చుచున్నట్లే తక్కిన గుమాస్తాలందరకు ప్రతి శుక్రవారం సెలవు [illegible] ప్రకటించవలసినదిగా స్థానిక వర్తక ప్రముఖులను ఈసభవారు కోరుచున్నారు.

౨ [illegible] ఎక్కువ అవసరాలను తీర్చుకొనడానికి కష్టాలు గట్టెక్కడానికి వ్యవస్థా పూర్వకముగా సంఘటనమై సంఘాలద్వారా కృషిచేయడం నేటి సర్వసామాన్య విషయం కాబట్టి [illegible] గుమాస్తాలందరు సంఘములో చేరి [illegible] అభివృద్ధి పొందాలని ఈసభవారు గుమాస్తాలందరినీ కోరుచున్నారు-

౩ గుమాస్తాలు సాహుకారులకు ఆర్థికంగా [illegible] ఈసభ తీర్మానించుచున్నది-

౪ గుమాస్తాలు వర్తకులతోసహకరించ [illegible]

౫ [illegible] గుమాస్తాలందరికి విద్య నేర్పుట

౬ కోటిసుంకు గుమస్తా సంఘములోచేరని గుమస్తాలందరకు సంఘావసరములను గుర్తింపజేసి సంఘములోచేర్పటం

౭ పఠనాలయం స్థాపించి చదువను వ్రాయను వచ్చినవారందరి విజ్ఞానాభివృద్ధికై పాటుపడుట

౮ సంఘఆర్థికావసరములను నెరవేర్చుటకుగాను గుమాస్తాలుగాక ఉదారవంతులగు దేశభక్తులనుండి విరాళములు వసూలుచేయుట.

౯ ప్రస్తుతము నిజామురాష్ట్రములో గుమాస్తాలకు సంబంధించిన కానూను ఏమిలేకపోవుటవలన వారిజీవితములకు రక్షణ లేకుండాయున్నవి కావున అట్టికానూను చేయుమని ప్రభుత్వమువారిని ఈసభవారు కోరుచున్నారు. షాపు అసిస్టెంటు కానూను ౧౧వ ఆంధ్రమహాసభ సందర్భములో తీర్మానించినందుకు ఈసభవారు ఆంధ్రమహాసభకు కృతజ్ఞత తెల్పుచున్నారు

వైద్యుడు లేనపు డెవరు సహాయపడుదురు?

కుటుంబరక్షణి

వివిధములగు ఇరువది ఔషధములుగల సంజీవనీ పేటిక!

జలుబు, జ్వరము,అజీర్ణము, మలబద్ధము, పిల్లల మొగుళ్ళ రోగము, దగ్గు, శ్వాస, మొదలగు ఉపద్రవములకు కావలసిన ఔషధములిందు గలవు. వాని ఉపయోగమును దెలుపు పుస్తకముగూడా దీనివెంటనుండును.

వెల పోస్టేజిగాక. రు. ౧౦-౦-౦

శాస్త్రీయములగు సమస్త ఔషధములు ఆసవారిష్టములు మా వద్ద సిద్ధమగును,

ఏజంట్లు కావలెను

వాసుదేవ ఆయుర్వేద ఫార్మసి లిమిటెడు;
సుల్తానుబజారు, హైదరాబాదు-దక్కన్

విశ్వాసమును కలిగించు అంకాలు, అంకెలు

ఇరువదిమూడవ త్రైవార్షిక వాల్యుయేషన్ నివేదికనుండి వ్యక్తమగునదేమన

మృత్యుసంఖ్య యందలి తగ్గుదల — వ్యయముల తగ్గింపు

మూడు సంవత్సరములకు నికరలాభము రు. 1,50,88,097

కంపెనీ చెల్లించవలసినమొత్తములపై ప్రతిశత 3

వంతున వడ్డీ వొప్పున లెక్క చేసిన తరువాత

పాలసీదారుల రిజర్వులు అందువల్ల రు. ౕ౫ లక్ష అధికము

ప్రకటింపబడిన బోనసులు { పూర్తి జీవితభీమాపాలసీపై ప్రతివెయ్యిం రు.12-8-0 సంవత్సరమునకు / ఎండోమెంటు భీమాపాలసీలపై ప్రతివెయ్యి 8 సంవత్సరమునకు

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

ఇండియాలో స్థాపన 1874 హెడ్ ఆఫీసు, బొంబాయి.

సరస్వతి పాకెట్ డిక్షనరి

బజారులోనున్న శబ్దాదిని నిఘంటువులతో శ్రేష్ఠమైనది సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగు అర్థములు వివరముగా వ్రాయబడినవి. [illegible] తెలుగు ఉండను. హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు [illegible] ఇంగ్లీషు [illegible] [illegible]. వెల రు 2-0-0

పేజీలు 840 సంపూర్ణ [illegible] వెల 6-0-0

[illegible] ఆంధ్రులెరుగని మహాభక్తుల చరిత్రలు [illegible] [illegible] దక్షిణ [illegible] రు 6 [illegible]

పేజీలు 1168 [illegible] వెల 6-

[illegible] సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల [illegible]

నవలలు-నాటకములు-కథలు

[illegible] సరస్వతీగ్రంథమండలివారి 45 నవలలు, 11 [illegible] పుస్తకములు [illegible] వలయువారు — వడ్లమన్నాటి సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది

ని.రా. ఆంధ్రసారస్వతపరిషత్తు

ద్వితీయ మహాసభ — ఓరుగల్లు

ఆంధ్ర సారస్వతపరిషత్తు

పండిత ఆదిరాజు వీరభద్రరావుగారి ప్రారంభోపన్యాసము

" తల్లీ నిన్నుదలంచి పుస్తకము చేతంబూనితిన్ నీవు నా
యుల్లంబందున నిల్చి జృంభణముగా నుక్తుల్ సుశబ్దంబు శో
భిల్లం బల్కుము నాదు వాక్కునను సంప్రీతిన్ జగన్మోహినీ
ఫుల్లాబ్జాక్షీ సరస్వతీ భగవతీ పూర్ణేందు బింబాననా. "

తెలుగు తల్లికి టుహార పెద్దలకు వందనములు. పండితులకు నమోవాకములు ఆంధ్రభాషా సేవకులకు నమస్కారములు.

ఆంధ్రభాషాభిమానులారా!

మనమందరమును సరస్వతీ దేవియు పావనులము. ఆతల్లియనుగ్రహమును అభిలషించువారము. ఆతల్లి ప్రాపకము ఎవనిపైనుండునో వాడే వ్యాసుడయి సర్వకవిపూజితుడగును. [illegible] హర్షచక్రవర్తి [illegible] శ్రీహర్ష చక్రవర్తి [illegible] బాణుడు [illegible] రాజశేఖర [illegible]

"అహో ప్రభావో వాగ్దేవ్యాః యన్మాతంగదివాకరః
శ్రీహర్షస్యాభవత్ సభ్యః సమో బాణమయూరయోః"

[illegible]

విద్య నిగూఢ గుప్తమగు విత్తము రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు భోగకరి విద్యగురుండు విదేశబంధుడున్
విద్య విశిష్ట దైవతము విద్యకుసాటి ధనంబు లేదిలన్
విద్య నృపాలపూజితము విద్య నెరుంగనివాడు మర్త్యుడే.

[illegible]

పాడీ ... ఆవును" [illegible]

కేవలం తిండి

దేశానికి హానికరం!!

[illegible] ప్రసిద్ధి వహించిన అగ్రస్థానములో [illegible] అని వారిచ్చు జవాబిచ్చిరి.

ప్రశ్న ౧ — కేవలం అన్నం తిన్నంత [illegible] నీ వద్దకు వచ్చు [illegible] ఆరోగ్యం చెడినట్లు కనిపించినదా?

ఉత్తరం — అవును [illegible] సర్వ [illegible] పెదవులు [illegible], చేతుల బొబ్బలు మొదలైనవి ఎక్కువై పోయినవి.

ప్రశ్న — [illegible] చేతురోగాలలో అసాధారణముగా అధిక్యముగా కనిపించినదా

ఉత్తరం — అవును

ప్రశ్న ౩ — స్త్రీరోగాలు — ఆయా పాడు కేవలం బియ్యము పాలు తిండి మూలాన ఈ జబ్బులు వచ్చినవి — అని అనుకొనుచున్నారా? నీవు కూడా అట్లే అనుకుంటావా

ఉత్తరం — అవును

ప్రశ్న ౪ — అజీర్ణవ్యాధులు ఆగకుండ పెరుగుచున్నాయి చేతురోగాలు చెడ్డబియ్యం తిండి మూలానే ఎక్కువైనవని నిజంగా మీరు నమ్ముతారా

ఉత్తరం — అవును

ప్రశ్న ౫ — కేవలం మూలాన ఈ కాలంలో ఇంకేమి నాడీ వ్యాధులు చెప్పగలరా?

ఉత్తరం — [illegible] పిల్లలకు బొబ్బలు అజీర్ణాలు రక్తహీనత, పసికరుల, మన్నుగు నశిష్ఠ అయినవి,

ప్రశ్న ౬ — కూరగాయలు, చేప, గుడ్లు, మాంసం, పాలు, నెయ్యి [illegible] ఆహారంగా [illegible] నూటికి ౯౦ మంది తక్కువ తిండి (Underfed) ఉదర రోగాలు (mal nutrition) పాలైనారని నీవు నమ్ముతావా?

ఉత్తరం — అవును

ప్రశ్న ౭ — ప్రజారోగ్యం [illegible] ఒక పెద్దమారి (Epidemic) రావచ్చునేమో అని నీవు అనుకొంటావా

ఉత్తరం — అవును

బాలబందు

రిజిష్టర్ సర్కార్ ఆలీ నెం ౪౫

పిల్లల మొగుళ్ళ రోగము లేక దగ్గు జ్వరము కడుపునొప్పి మలబద్ధకము ఉబ్బసము నిమోనియా మరియు పిల్లల అన్ని విధములైన వ్యాధులకు రామబాణము వంటిది.

౬౪ మాత్రల వెల ౧ రూపాయి

౧౬ మాత్రల వెల ౪ అణాలు

వాడే రీతితో దొరకును

ప్రతి గ్రామములో

ఏజంట్లు అవసరము

మీరు తొందరగా దరఖాస్తు ఇచ్చిన మొదల బాలాకమీషను ఇవ్వబడును

దేశీ దవాఖానా

[illegible]

మోజంజాహి మార్కెట్టు వద్ద

హైదరాబాదు - దక్కన్

[illegible]

జి [illegible] నాధ్ మిశ్ర

[illegible]

గోలకొండపత్రిక

తారణ సం॥ పుష్య శు. ౧౪ గురువారము

లంబాడీభాష

మమ్లుకత్ అనే ఉర్దూపత్రిక "ఉప్పరాళ్ళు" అను తమాషా ముచ్చట్లలో ఒక ముచ్చటను ౯ డిశంబరు ౪౪ నాటి పత్రికలో ఇట్లు వ్రాసినది.

"ప్రజావిద్యాపరిషత్తు హిందీభాషను ముల్కీభాషగా పరిగణింప వలసినదని ప్రభుత్వాన్ని కోరియున్నది! లంబాడీ వృష్టాభాషలు మాత్రము వద్దా!"

ఇది తమాషాగా అన్నముచ్చటయగుట చేత హిందీని వెక్కిరించినదిగా పరిగణించినది. హిందీభాష, లంబాడీ, వృష్ట భాషలవలె అల్పులభాషఅని వీరర్థమో లేక ఈమూడున్నూ పరముల్కీభాషలని యర్థమో యేమోకాని మొత్తానికి హిందీని ముల్కీభాషగా పరిగణింపగూడదని వీరి భావమైనట్లు తోస్తున్నది.

ఈ హైదరాబాదు రాష్ట్రములో ఇంతవరకు మూడేకదా ముల్కీభాషలు ఆంధ్ర మరాటీ, కన్నడీభాషలు జనాభాను పరీక్షకు నిర్ణయమైనవి ఈ లెక్కప్రకారం ఉర్దూకూడా ముల్కీ భాష కాదేమో? కానీ కాకపోనీ ఈ రాష్ట్రములో వ్యవహరించే భాషలకు అన్నింటికీ సమానస్థాన మొందవలెను సంఖ్యనుబట్టి భాషలకు ప్రాధాన్యమియ్యవలెననిన మొదలు క్రమముగా ఆంధ్రమహారాష్ట్రకర్ణాటక భాషలకియ్యవలెను. లేదా హిందూస్థానములోని అధిక సంఖ్యాకుల భాషకు స్థానమియ్యవలెనంటే హిందీకికూడా ఇయ్యవలెను. హిందీకి ఉర్దూకు భేదములేదని కాంగ్రెసువారు వాదిస్తున్నారు. ఈమధ్యమతం హెచ్చి ముదిరినందున హిందీవారు శాస్త్ర సంస్కృతమును కలుపుతున్నారనీ, ఉర్దూవారు శాస్త్రమెక్కువగా ఫార్సీ అరబీలను నలుపుకొంటున్నారనీ అంటున్నారు. కాని మమ్లుకత్ వెక్కిరింపును చూస్తే ఈయుభయభాషలు చాలా భిన్నించినవని అనుకోవలసి వస్తుంది. అట్లైతే హిందీవారికి ప్రత్యేక సౌకర్యము కలిగించవలెనంటారా లంబాడిభాష కెందుకు కలిగించరు వృష్టాకెందుకు కలిగించరు అని మమ్లుకత్ వారు విచారిస్తున్నారు.

వారివిచారణ న్యాయమైన విచారణ, తప్పకుండా ఈరెంటికిన్ని స్థానముండవలెను. మన ప్రభుత్వమువారు గుడ్డివారికి, ... చెవిటివారికి చదువు చెప్పిస్తున్నారు లంబాడీ వృష్టాభాషలవారు గుడ్డివారికంటే పనికిరాని వారా?

మన ప్రభుత్వమువారు అడవి మనుషులకు చదువుచెప్పిస్తున్నారు లంబాడీ వృష్టావారు అడవిమనుషులు కారు. కాన వారిభాషలకు స్థానమిచ్చుటలో అభ్యంతర పెట్టరాదు ఏభాషావర్గమువారైనను ఒక పాఠశాలను పెట్టుకొని దానికి సహాయం అడిగిందితే ప్రభుత్వమువారు అట్టి పాఠశాలలకు ఇతర సహాయపు పాఠశాలలకువలె ద్రవ్యసహాయం చేసితీరవలెను.

లంబాడీభాషకు లిపిలేదని తెలుస్తున్నది. లేకుంటేవారు తమకిష్టంవచ్చిన లిపిని స్వీకరిస్తారు స్వీకరించిన నాడే వారికి సహాయం చేయవచ్చును.

ఒకవర్గం వారు ఇంకొక వర్గంవారిని వెక్కిరించుటలో భా... యులు ఘనులు. ఈ మమ్లుకత్ అట్టి వెక్కిరింపు ధోరణిలో నేఉన్నది సజాతియగు హిందీ భాషనే ఇంత అవమానకరంగాచూస్తే ఈమహానుభావుడు ఉర్దూకేమిన్ని సంబంధములేని ఆంధ్ర మహారాష్ట్ర కర్ణాటక భాషలనుమాత్రము సహిస్తాడా? సహించడు వారు పలుమార్లు ఈభాషలపై సంపాదకీయ యుద్ధము చేయనే చేసియుండిరి ఇట్టి వాతలకు విలువయుండునా?

అనేక శతాబ్దాలనుండి మతసహనం అనే విషయం మృగ్యమగుటచేత ప్రపంచమునకు గొప్పనష్టము కలిగెను. ఇప్పుడు పరభాషల అసహనం బయలుదేరింది దానికి కేంద్రము మనరాష్ట్రమే అగుచున్నది లేకున్న మా ముల్కీభాషలవారు మాకు కాస భాషాభిక్ష పెట్టండి సర్కార్ అని ప్రభుత్వాన్ని ప్రార్థించుచుండగా కొని ఉర్దూ పత్రికలు ఆ బిచ్చానికి అడ్డము వచ్చిదీనిని మత సమస్యతో రాజకీయ సమస్యతో లంకెపెట్టి ... యుద్ధం చేస్తున్నవి.

ఈ అసహనం తొందరగా అంతరించుగాక అన్నిభాషలవారునీ సమానగౌరవముతో బ్రదుకనియ్యండి అని ముల్కీ భాషావిరోధులను కోరుచున్నాము.

ఆదిలాబాదు

జిల్లా ప్రథమాంధ్ర మహాసభ

నిజాంరాష్ట్రాంధ్రమహాసభ సుమారు ౹౩ సంవత్సరాలనుండి తెలంగాణా ప్రజలకు చేసినసేవ వారి అభివృద్ధికి చేసినకృషి ఎంత అని హైదరాబాదు సంస్థాన ప్రజాకమైన ప్రముఖస్థానాన్ని పొందినది.

ఆదిలాబాదు జిల్లాలో కూడ గతమూడు సంవత్సరాలనుండి ఆంధ్రమహాసభ కార్యక్రమము జరుగుచున్నది ఈ ... మనజిల్లాలో ఒక జిల్లా కమిటీ ఒక తాలూకా ... గ్రామకమిటీలు స్థాపింపబడినవి.

మన ఈమహాసభలో పశువుల ప్రదర్శనం, చిత్రప్రదర్శనం జరుగుతాయి. ఈసందర్భమునగూడ ... మహాసభజయప్రదంగా జరుపుటకును మనజిల్లా అంతటా ఆంధ్రమహాసభ కార్యక్రమం జరుపుటకు నిశ్చయించినాము. కాబట్టి జిల్లావారందరి దేశభక్తులు రయితులు అందరు ఎక్కువగా చందాయియ్యవలెను.

రామచంద్రరావు పైకాజీవకీలు ... రావు

దేశపాండే వకీలు ప్రభృతులు

రసదు శాఖవారి ప్రకటన

నంబరు ౧౩-౩-౫౪ ఫ

౧౩౫౪—౫౩ ఫసలీ వ్యవసాయము గా ఇన్స్పెక్టరు ... గారు మామూలుకన్న గంటకు ౩ మణుగుల ప్రకారం వసూలు చేయుచున్నందున ... తంతి ఇట్లుపంపబడెను ... వ్యవసాయదారుల ... తో మొరపెట్టుకొనుచున్నారు ... మణుగులు ప్రతి ఎకరాతో పాటు ... గల్లాకూడా ౩ మణుగులు మొత్తం వసూలుచేయుట పూర్తి అన్యాయం

ఆంధ్రాఛేంబరు ఆఫ్ కామర్సు

యీనెల ౨౯, ౩౦, ౩౧న తేదీలలో పై ఛేంబరు ఉపసంఘం ప్రతినిధులు ... ఆంధ్ర వాణిజ్య సంఘముల ప్రతినిధులు ప్రతి జిల్లాలోని వణిజుల ప్రతినిధులు సమావేశమై నేటి కంట్రోలు ... యుద్ధానంతరము ఆంధ్రదేశపు ఆర్థిక పునర్నిర్మాణము మొదలగు పలు విషయములు చర్చించెదరు.

శ్రీ కోటి రామమూర్తి ఇ- సి. యస్ ... గౌరవనీయులు గారు పదరు సమావేశమునకు ప్రారంభము చేయుటకు దయతో అంగీకరించారు

సర్ అల్లాడి కృష్ణస్వామయ్యగారు "నారాయణదాసు ఆంధ్రా ఛేంబరు గ్రంథాలయము" ఆవిష్కరింతురు

సి. శేషాచలం ఎం. ఏ. బి. ఎల్
అధ్యక్షుడు

ఎస్ రామారావు బి. ఏ- బి.-ఎల్
ఆహ్వాన సంఘాధ్యక్షుడు

టి వి యడిరాజులుశెట్టి బి.-ఏ
గౌరవకార్యదర్శి

షష్టిమహాసభ

గోకినేపల్లి

౧౫ బహమన్ రోజున శ్రీయుత పాయవెల్లి ... గారి అధ్యక్షతనసభ జరుగవలసి ... గ్రామాలనుండి ... నిజాంరాష్ట్ర ... గాంధిజయంతికి కూడా ఇదే సమాచారము ...

ఆంధ్ర ఆయుర్వేద విద్యాపీఠ పరీక్షలు

పై విద్యాపీఠ వైద్య విద్యా పరీక్షలు ... ఆయుర్వేద ఫార్మసీ ... మార్చి ౧౭, ౧౮, ౧౯ తేదీలయందు జరుగును ... విద్యార్థులు ... పరీక్షకు దరఖాస్తు చేయవచ్చును. దరఖాస్తులు ... ఆఖరు ... కార్యక్రమము ... వివరములకు ... వ్రాయవలెను

కం. విష్ణువర్ధనరావు,
ఆం. ఆ. విద్యాపీఠ ..., బెజవాడ

గాంధీగారు ... మహాత్మా ... చదువుకొంటున్నారు. ... సేవాగ్రామము ... వచ్చినారు.

చర్చిల్‌గారి నిరసనము

చర్చిల్ ప్రధానిని గూర్చి పలువురు పలువిధములుగా తీవ్రముగా విమర్శించినారు

డాగేల్ అనునతడిట్లన్నాడు—చర్చిల్ మంత్రిగా ఉన్నంతకాలం ఇండియా సమస్య పరిష్కారముకాజాలదు. అతని అధికార ఘటికాలంతా వైఫల్యనింపుటతో సరిపోయినది."

హారొగెస్టు యనునతడిట్లన్నాడు. చర్చిల్ గారు తుపాకులతో గ్రీసు సమస్యను పరిష్కరింపజాలరు. అతని చేతుల్లోనున్న ఒక సోల్జరుభార్య యిట్లన్నది—"మా పురుషులను గ్రీకులపై వదలుట అజ్ఞానమగు విషయము"

లార్డుస్ట్రాబోల్గి ఇట్లన్నారు. "చర్చిల్‌గారు డిక్టేటర్ అయినారు ఇతనివద్దతివల్లనూ నవ ప్రపంచ యుద్ధంరాగలదు చర్చిల్ మంత్రిశేఖరులుగా ఉన్నంతకాలం ఇండియాకు మోక్షం లేనేలేదు"

అక్రమ విధానము

ఖాజరాబాదు

యీ గ్రామములో ప్రతి శనివారము అంగడి జరుగుచుండును దూరగ్రామాలనుండి ఎడ్లు దున్నపోతులు, బర్లు మొదలగునవి విక్రయార్థమై వచ్చుచుండును. మరట్వాడాప్రాంతం ... బిరారు ... కూడా వచ్చుచుండును. గ్రామపోలీసు పటేలుగారు ఎడ్ల చిట్టీల సందర్భమున ... రూపాయలు మహారాష్ట్రుల వద్దనుండియు ఆంధ్రులనుండి ఒక రూపాయి ప్రకారము తీసుకొనుచున్నారు. ఇది శాసనవిరుద్ధమగు విధానము

... వారికిని ... రసీదు ఇయ్యబడుట లేదు.

జీ. యస్. గుప్త

ఆంధ్రమహాసభ బురఖా కమ్యూనిస్టులేసుకున్నారా'

(విలేఖరి) మహబూబాబాదు ౧౮-౧౨-౪౪

నిన్నటిరోజున కొమరెల్లి కాశయ్యగారి ఆవరణయందు ఆంధ్ర ... పార్టీ సభ్యుల సమావేశము జరిగింది. దానికి శ్రీరాముజోగేశ్వరరావుగారు అధ్యక్షతవహించిరి

ఇదివరకు ఆంధ్రమహాసభ బురఖాతో కమ్యూనిస్టులు చేయుచున్న కార్యాకలాపమును నిరసించుచు పూటుగా ఉపన్యాసములు జరిగినవి, జరిగినగ్రామ ఆంధ్రమహాసభ కమ్యూనిస్టుల ప్రథమ సమావేశమనియు, కానిలేదు రామనాథగారు కమ్యూనిస్టులపక్షమున మాట్లాడుటకు అనుమతి కోరగా అధ్యక్షులు నిరాకరించెను.

యింకొక ఉపన్యసించినవారు సూర్యప్రకాశరావు, కాళోజీ, రామేశ్వరరావు నారాయణరావుగార్లు

ప్రేమచంద్‌జీగారి వ్యాఖ్యానము


మహబూబు నగరులో శ్రీ ప్రేమచంద్ భాగవతోపదేశకులువారు గతమూడువారములు దయచేసి సింధు ప్రభుత్వ సత్యార్థ ప్రకాశముపై యుంచిన ఆంక్షను తొలగించు ... వ్యాఖ్యానము చేసి ... యుండిరి. మహర్షి ... మన్నర ... వచ్చియుండిరి. ... స్త్రీలున్ను, యువకుల ... వ్యాఖ్యానము చేసి సత్యార్థప్రకాశ రక్షణనిధిగా రూ.౨౦౦ ప్రోగుచేసిరి,

---

మళ్ళీ అకటిచావులు

కలకత్తాలో ... దినాలలో ... ౧౩ మంది చచ్చిరి. ... పత్రికలో ...

ఏనుగ మార్కు నెం 1 పిండి



10 రూపాయల సీలుగల సంచులలో యున్నవాటిని కొనండి

హైదరాబాదు రోలరుఫ్లోర్ మిల్సు కంపెనీ లిమిటెడ్

ఆబిదు రోడ్ — హైదరాబాదు- దక్కన్

Khan and Sons

వసంత కుసుమాకరము

మధుమేహము (Diabetes), అతిమూత్రము, రాచపుండ్లు, శుక్రనష్టము, బలహీనత, చిరకాలపు తెల్లకుసుమ, సుఖవ్యాధులు జీర్ణించుటచే కలుగు సకల మూత్ర నాళవ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము. తులం. రు. 25 - 0 - 0

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము

చింతలూరు

బ్రాంచిలు:—సికింద్రాబాదు 6726 కింగ్సువే వరంగలు, కొత్తబజారు

... పిండి ... తైలము ... వెంట్రుకలు ... ఈతైలము ... వాడి ... సమయమున ... వాడవచ్చును.

క్రిష్ణాఅండ్ బ్రదర్సు ఈసామియా బజారు, హైదరాబాదు-దక్కన్

గృహిణులందరకీ మంచి వార్త

న్యాషో — వివిధరీతులగా భోజనాలయమునకు సమకూర్చునది

యింక విసరి కష్టరలేదు — మీపిల్లలకు మంచి తినుబండారముల నొసంగునది

రుచివంతములగు వస్తువులను మీపిల్లలకు కొసంగునది

యింటి యజమానునకున్నూ యతని స్నేహితులకును కావలసిన తీపి పదార్థములను సమకూర్చునది

యింక దంప నక్కరలేదు — మీయింటికి కావలసిన ప్రతివస్తువును సిద్ధపరచును

పూరగాయ మొదలు జామ్ వరకు మీకు కావలసిన వస్తువులపొందుటకు

న్యాషో — మోజంజాహీమార్కెటు గుల్‌జార్‌హౌజు, నాంపల్లి వద్దనున్న మా ప్రదర్శనాలయములకు రావలెను లేకున్న మాకొకజాబు ఒక ఉత్తరము

నేషనల్ ఫుడ్‌ప్రాడక్టు లిమిటెడ్

హైదరాబాదు దక్కన్

నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు ద్వితీయ మహాసభ

శ్రీ సురవరము ప్రతాపరెడ్డి గారి

అధ్యక్షోపన్యాసము.

ఓరుగల్లు నగరములో — ౧౯౪౪ డిశంబరు ౨౮ నాడు సభా ప్రారంభము

కాలపరిస్థితులనుబట్టి సరియైన మార్గాలలో ఆంధ్రభాషకు ఉత్తమ సేవచేసినవారిలో కీర్తికాయులైన శ్రీ కొమర్రాజు వెంకట లక్ష్మణరావుగారు ముఖ్యులు వారు శ్రీగాడిచర్ల హరిసర్వోత్తమ రాయప్రభృతుల తోడ్పాటుతో క్రీ. శ. ౧౯౦౬లో హైదరాబాదు నగరములో విజ్ఞానచంద్రికా గ్రంథమాలను స్థాపించిరి. దాని ప్రథమ ప్రచురణము శ్రీగాడిచర్లవారి అబ్రహాం లింకన్ చరిత్ర. దానికి ఉత్తమపీఠికను శ్రీ కొమర్రాజుగారు వ్రాసియుండిరి- అందలి ముఖ్యవాక్యాల నీక్రింద ఉదహరిస్తున్నాను.

"దేశాభివృద్ధికి భాషాభివృద్ధి యొకగొప్ప సాధనమని అందరికీ తెలిసిన విషయమే. ... ...

"బంగాలీ భాషతో సమానముగా మన దేశములో నభివృద్ధి చెందుచున్న రెండవభాష మహారాష్ట్రము మీ కేకేశచరిత్ర కావలసినను నీభాషయందు దొరకగలదు-...ప్రకృతిశాస్త్రము లనేకములు వ్రాయుంచబడినవి ... ...

"ఇట్లు మన ఇరుగుపొరుగువారు తమతమ దేశభాషల నభివృద్ధి చేసుకొని అవిశ్రాంతముగా స్వార్థమునందును దృష్టియుంచక పాటుపడుచుండ మన తెనుగునీమువారు మాత్రమితర యన్ని విషయములందువలె భాషాభివృద్ధి విషయమునను గాఢనిద్ర పోవుచున్నారు- ఇదిమిక్కిలి శోచనీయము- ... ...

"తెనుగుభాష యొక నాగరికభాష యనిపించుకొనుటకు మనము చేయవలసిన ప్రయత్నములలో ఇపుడు జరిగియున్న ప్రయత్నమొక సహస్రాంశమయినను కాదని తెలిసికొనిన మనము నిద్రపోవుచున్నది మేల్కాంచినది తెలియగలదు- ఇండియా, ఇంగ్లండు, గ్రీసు, రోం అమెరికా, ఫ్రాన్సు, ఈదేశ చరిత్రములు మనభాషలో లేవు- ప్రకృతిశాస్త్రము లన్ననో మనవారికి కలలోనివార్తలు- ... ...

"వివిధమానవస్వభావముల గనబరచెడి సంసారమునకు సరియైన ప్రతిబింబమగు నాటకము మాంధ్రమున నొకండైనగలదే?"

౧౯౦౬లో ఆంధ్రవాఙ్మయ దుస్థితిని తలచుకొని బంగాలీ మరాటీ భాషల అభివృద్ధిని సంస్మరించి పూజ్యభాషాసేవకులైయుండిన కీ. శే. కొమర్రాజుగారు దుఃఖించియుండిరి ముప్పైయేడేండ్ల తర్వాత మన మరల ఈమధ్యకాలములో ఏవిధముగా భాషాసేవ చేసినామో పర్యాలోచించుకొనవలసియున్నది.

ఆనాడు వారు మెచ్చుకొన్న బెంగాలీ మరాటీ భాషలు నేడు కూడా మనము మెచ్చుకొనురీతిగా మనకంటే ముందుగానే సాగిపోతున్నవి. మన కొమర్రాజుగారు ప్రారంభించిన విజ్ఞాన సర్వస్వమునుచూచి మహారాష్ట్రులు ఆవేదనపడిరి. మనతర్వాతనే తమ జ్ఞానకోశమును మొదలుపెట్టి ముగించిరి. మనము మొదటి యక్షరమువద్దనే నిలిచిపోయినాము విజ్ఞానచంద్రికా మండలివారు వ్రాయించిన ప్రకృతిశాస్త్రాలతర్వాత అందందు కొన్ని ప్రకృతిశాస్త్రగ్రంథాలు ముద్రితమయ్యెను. కాని వాటిసంఖ్య వ్రేళ్ళమీదిలెక్కయే వారుసూచించిన రోం, గ్రీసు, ఫ్రాన్సు మున్నగు దేశాల చరిత్రల నింకా ఎవరున్నూ వ్రాసినట్లు కానరాదు.

నాటకాలలో కొంతవృద్ధి కానవచ్చినదికాని వారు సూచించిన విశిష్ట నాటకాలునేడు కూడా పట్టుమని నాలుగైనా లేకపోయెను.

ఆనాడు బంగాలీ మరాటీభాషలుమాత్రమే మనకంటె ముందుకు సాగిపోయినవని వారన్నారు. ఈనాడు మనము పెపట్టికలో మరిరెండు భాషలను చేర్చవలెను అవి హిందీ ఉర్దూభాషలు ఈరెండు భాషలలో అపారముగువ్యాపకము వృద్ధి కానవస్తున్నది. హిందీభాష ఇప్పుడు అగ్రస్థానము వహించినదనవలెను భారతీయ భాషలలోను ప్రపంచభాషలలోను కల ఉత్తమ రచనలను హిందీలోనికి అనువదింప జేసుకొన్నారు హిందీ గ్రంథాలకును పత్రికలకును చాలావ్యాప్తి కలిగిపోయినది.

ఈవిధముగా మనము నలుదిక్కులా నాలుగుభాషల విజృంభణమును చూచి మరెంత ఆవేదన పడవలెనో ఆంధ్రుల దరున్నూ గమనించరుగాక. మనము వెనుకబడుటలో ముఖ్యకారణము మనకు మాతృభాషాభిమానము లేదని నిరూపించుకొనుచున్నాము విద్యనేనినాడు తోకా కొమ్ములులేని పసరమని మనపెద్దలనిరి మాతృభాష నేర్వనివాన్ని తోకలేని పసరమని చెప్పవలెను. మనకు ఇంగ్లీషు, హిందీభాషలపైకం వ్యామోహము మన మాతృభాషపైలేదు.

పరభాష లెన్ని నేర్చిన
కుఃవిద్యకు సాటిలేదు గువ్వలచెన్నా

అని అనుహానుభావుడు నాడే ఉర్దూ హిందీ ఇంగ్లీషు వెల్లువలు మనలను ముంచుకొనిపోకముందే బోధించియుండెను

అందరిమాట అటుండగా మన తెలంగాణా దుర్గతిని మాత్రము ప్రత్యేకముగా చెప్పవలసియున్నది. మన తెలుగు తెగులుపడింది మన వ్యావహారికభాష మొదైనది నూటికి ౭౫ పదాలకు తక్కువకాకుండా ఉర్దూ ముక్కలు మనఅపశబ్దాలలో నిండియున్నవి. మననాయకులభాషయిట్లుండునో అనుయాయులభాషయు అట్లేయుండును. కావున శిష్టస్థానమాక్రమించిన మన నాయకులు భాషావిలక్షణతకు భాషాభివృద్ధికి బాధ్యులైయుందురు.

డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు మొట్టమొదటి భావకవులు. వారు తమ ముసలమ్మ మరణముతో తెనుగులో నవ్యసాహిత్యయుగాన్ని ప్రారంభించిరి. తమ కవిత్వతత్త్వ విచారముతో ప్రబంధ యుగాన్ని కూలగొట్టిరి. శ్రీగిడుగు రామమూర్తి పంతులుగారు శ్రీ గురిజాడ అప్పారావుగారు భాషలో విప్లవము తెచ్చిరి. మొదటివారు శిష్టభాషవరకు పరిమితి ఏర్పాటు చేసిరి గురిజాడవారు దేశీ విదేశీ వ్యావహారిక ప్రయోగములందు వీరవిహారముచేసిరి భావకవిత వద్దన్నను గ్రాంథికవాదులు శాస్త్రీయయుద్ధము హోరాహోరీగా చేసినను దేశమందు అల్లుకొనిపోయెను. ౧౦౦౦ సంవత్సరాలనుండి సంస్కృత సాహిత్య శాస్త్రకారుల మతానుసారముగా తెనుగులో అష్టాదశ వర్ణనలతో అచ్చుపోసిన పద్ధతులను భావములను కవులు మనకు ప్రసాదించుచుండిన మర్యాదను భగ్నముచేసిరి భావకవులు తమకు తోచినరీతి గానములనుచేసిరి.

క్రీ. శ. ౧౯౦౦ నాటినుండి [అనగా ముసలమ్మ మరణ ప్రచురణము నాటినుండి] ఈ ౨౮ ఏండ్లలో మనమేమి సాధించినామని మరొకమారు కాస్త ఆగి ఆత్మపరీక్ష చేసు కొనవలెను. ప్రబంధకవులు ప్రేయసీ యని కమలాలలో పొరలాడి చంద్రవాయు వసంతులను దుమ్మెత్తి తిట్టిపోస్తే మనముకూడా విరహతాపముతో ప్రేయసీ అని అడవులపాలైనాము- ప్రబంధకవులు శబ్దాలంకార మృగతృష్ణవెంట పరుగులిడితే మనకవులున్నూ అర్థములేని స్వదేశీ విదేశీ శబ్ద వాలుకార్ణవములో పొరలాడుచున్నారు. ఇతర సోదరభాషలలో పల్లెపదాలను సమకూర్చి పెద్దపెద్ద గ్రంథాలను ప్రచురించినారు. దేవేంద్ర సత్యార్థి అను పంజాబీ పండితులు పల్లెపదాలను సమకూర్చుటకై యావద్భారతదేశమందు నిరంతరం సంచరిస్తున్నారు. గోవర్ అను ఇంగ్లీషువారు క్రీ. శ. ౧౮౭౨లో దక్షిణ ఇండియా పల్లెపదాలు అనుగ్రంథము ప్రచురించిరి: రామనరేశ త్రిపాఠీగారు "కవితాకౌముది" అనుపేరుతో ౫ సంపుటాల పల్లెపాటల సమకూర్చి హిందీలో ప్రకటించిరి. కే. యం. మున్షీగారు గుజరాతీ పల్లెపదాలనుకూర్చి ప్రచురించిరి. దానికి మహాత్మాగాంధీగారు పీఠికవ్రాసిరి. పండిత రామశరణదాసుగారు సంత్ రాంగారు "పంజాబుకేగీత్" అనుగ్రంథాల ఉర్దూలిపిలో ప్రకటించినారు. మార్వాడీగీతాలను నిహాల్‌చందు ప్రభృతులు పలువురు ప్రకటించినారు. కర్ణాటకములోకూడా పల్లెపదాల సంపుటాలు ముద్రితమయ్యెను. మనవారు మన చిన్నతనములో ఏలూరులో స్త్రీల పాటలను ముద్రించి అలసిపోయిరి. ఈ వాఙ్మయ సముద్ధరణము మనము చేయవలసియుండెను-

తందానకథల ప్రాముఖ్యము మనమింకా గుర్తించకపోతిమి. ఇంగ్లండులో రాబిన్‌హుడ్ దొంగకథలకుకూడా గౌరవమున్నది కాని మన ప్రాచీనాంధ్రవీరుల గాథలను తెలుపుగ్రంథాలు మనము వ్రాయకున్నా తందాన (జంగం) కథలు చెప్పు పిచ్చుగుంటవారిలో ఆ చరిత్రలింకా నిలిచియున్నవి. అవి యంతరించకముందే వాటినిసమకూర్చి ముద్రించవలెను. సామనాద్రి, రామేశ్వరరావు, సదాశివరెడ్డి, సర్వై వెంకటరెడ్డి, అనుముల బ్రహ్మారెడ్డి, తిమ్మరాజు, బల్సూరికొండయ్య, కుంభం పుల్లారెడ్డి, కుమార రాముడు [సారంగధరుడు] మెదకుశంకరమ్మ, మియాసాబ్, కుంభంచెన్నయ్య, సర్వాయి పాపారాయుడు, చిన్నపరెడ్డి, మున్నగుకథలు కొల్లలుగా అనాదృతమై అముద్రితమై విస్మృతపథమందు లీనమైపోవుచున్నవి. మహారాష్ట్రులలో పోవాడాలను పేరుతో ఇట్టికథలు చాలాప్రకటింపబడినవి. మనమున్నూ మన జంగం కథలను సవరించి సంస్కరించి చారిత్రిక పీఠికలతో ముద్రించి ప్రచారముచేయుట అవసరము ఈపనికూడా మనము చేయవలసియుండెను-

పల్లెకథలు (Folk tales) సమకూర్చి ప్రకటించుట చాలాఅవసరము ఈపనికూడా మనము చేయవలసియుండెను మన తెనుగులో ఇంతవరకెవ్వరుకూడా దీనిని తలపెట్టనేలేదు.

ఇది విజ్ఞాన (science) యుగం. యూరోపు అమెరికాఖండాలలో ప్రతిదినం ఏదోయొక కొత్తవిషయాన్ని కనిపెట్టివిల్లు వ్రాయుచుందురు. కాని మనము విజ్ఞానసంబంధములగు గ్రంథాలనైనా మనభాషలో వ్రాసి ప్రచారము చేసినవారము కాము. ఈమధ్య కొన్నిమంచి విజ్ఞానశాస్త్రగ్రంథాలు వెలువడినవికాని అవి చాలాకొద్దిపాటివే. సైన్సు గ్రంథాలను మనభాషలో విరివిగా వ్యాప్తిచేయకున్న మనభాష యూరోపు అమెరికా ఖండవాసుల దృష్టిలో అటవిక భాషయైపోవును.

హిందీవారు పరభాషలలోని ఉత్తమ పుస్తకాలనేకాక భారతీయ భాషలలోని ఉత్తమ గ్రంథములను హిందీలోనికిఅనువదించుకొనుచున్నారు మనము కూడా కొంత చేసినాముకాని అది చాలాఅల్పము- సంస్కృతములోని వేదాలకు వ్యాఖ్యానములను, గృహ్యసూత్రములను షట్ఛాస్త్రములలోనిముఖ్యగ్రంథాలను ఇతర ప్రసిద్ధ గ్రంథాలను వ్యాఖ్యలతోసహా తెనుగులోనికి పరివర్తనము చేసినవారము కాము..దీన్నిబట్టి మనమెంతకృషి చేయవలెనో ఊహించుకొనవచ్చును.

ప్రజా — హిందూస్థానీ తెలుగు ముద్రణాలయములు బాగుగా గమనించి ప్రచారము చేస్తున్నారు ప్రజలకవసరమైన ఉత్తమ సాహిత్యము మనలో ఇంకా తన

(౬ వ పేజీ చూడుడు)

(౬ వ పేజీ తరువాయి)

చ్చును- మనకు భాషలోగూడ శాస్త్రార్థములు నిఘంటువులు శబ్దాలంగీకరించిన్న కొన్ని తప్పని సరిగా పాటింపవలసి యుండును. కేవలం నిరంకుశత్వము, ఇచ్చవచ్చినట్లు వ్రాయుట సారస్వతము యొక్క గౌరవమును తగ్గించుటయగును కావున నవీన సారస్వతస్వరూపములు నదుకరించుటయందును గానిసాహిత్యవిషయములను అనిగాని ప్రాచీనపద్ధతులను స్వీకరించుటయందు గాని నూతనత్వము కనిపించుటయందుగాని సాహిత్యము సజీవమైనదిగా నుండును- ఓజస్సులేని సారస్వతము మృత కళేబరము వంటిది. దేశకాల పరిస్థితులననుసరించి మనజాతి యొక్క యభ్యుదయము నకై యుపకరించు అన్నిరకముల సారస్వతమును శిష్టులచే నంగీకరింపబడిన భాషా నియమములకు బద్ధమై పుష్టము, క్లిష్టము గానంతవరకు మనమంగీకరింప వలసినదే కాని అభ్యుదయరచనయన్నను కేవలమొక ప్రత్యేక సాంఘికావస్థను లేక ఆర్థిక వాదమును సమర్థించుటకై పాటుబడు నాటకాలుగాని కథలుగాని ప్రచారముకొరకై ఉపయోగపడుచు రాజకీయార్థిక రంగములవలెనే సాహిత్యరంగమును కదనరంగముగా మార్చుట సారస్వతోపాసకులకు తగనిపని. సాహిత్యకారులు తమ ప్రత్యేక దృక్పథములను ఆదర్శములను బహుజనులకు ప్రదర్శించుటకై పాటుపడవచ్చును- కాని ఆశ్లీలములను లేక సద్యఃపరనిర్వృతిని కలిగించజాలని నగ్నయథార్థములను చిత్రించుట సాహిత్యాదర్శమునకు విరుద్ధము కావ్యమానందపదేశము ధ్వనింపవలయును నీతి యుకాని ప్రత్యేకప్రచారము కనపడరాదు- కేవలానుకరణశీలురు కొందరు భాషాసాహిత్యములను భావములను సంస్కృతికి సహజములైన సంప్రదాయములను సంపూర్ణముగా తిరస్కరించుట గాంచుచున్నాము. దానికి వారియజ్ఞానమే కారణము. అనుకరణమునకు నాతీతమగు పదలాలు జాతియొక్క యభ్యుదయమునకై సారస్వతోపాసకులు గాదగిన సేవ ఎంతయో గలదు. సామాన్యమగు భాషాజ్ఞానము గల అక్షరాస్యులకు ప్రజలకు విజ్ఞానప్రసారము గావించుటకై లఘుపుస్తకములు ప్రత్యేక గ్రంథమాలలు వెలువడవలసియున్నది భాషాసేవకులు వివిధ విషయములను సులభపఱచియున్నారు- నిజాంరాష్ట్రాంధ్ర సాహిత్య పరిషత్తుయొక్క కార్యక్రమములలో నిదియొక ముఖ్యాంశము- పరిషత్పరీక్షలలో ఉత్తీర్ణులైన స్నాతకులకు పరిషదుద్దేశములు నెరవేర్చుట విధ్యుక్తధర్మమని వేరుగా చెప్ప నవసరము లేదుగదా!

మహాజనులారా! స్నాతకులారా! పరిషత్తు వనములో పాల్గొనుటకు అవకాశమొసంగి స్నాతకులనుద్దేశించి యుపదేశించు గౌరవము నకొసంగిన పరిషత్కార్యకర్తలకు నా ధన్యవాదములు, స్నాతకుల కుపదేశ మొసంగుటకు నాకధికారము లేదుగదా, మన పూర్వ సంప్రదాయము ననుసరించి "ఏష ఆదేశః ఏష, ఉపదేశః ఏషా వేదోపనిషత్! ఏతదనుశాసనమ్! ఏవముపాసితవ్యమ్" అని అంతేవాసుల యోగ్యత తెలుసుకొనికాని మహర్షులు తైత్తిరీయోపనిషద్వాక్యములను మీరు స్నాతకోపదేశములుగా ఆ వాక్యములే స్మరించుకొందము.

సత్యంవద ధర్మంచర, స్వాధ్యాయాన్మా ప్రమదః సత్యాన్న ప్రమదితవ్యమ్, ధర్మాన్న ప్రమదితవ్యమ్, కుశలాన్న ప్రమదితవ్యమ్ భూత్యైన ప్రమదితవ్యమ్, స్వాధ్యాయ ప్రవచనాభ్యాం న ప్రమదితవ్యమ్, దేవపితృ కార్యాభ్యాం న ప్రమదితవ్యమ్, మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథి దేవోభవ, యాన్యనవద్యాని కర్మాణి, తానిసేవితవ్యాని, నో ఇతరాణి యాన్యస్మాకం సుచరితాని, తానిత్వయోపాస్యాని, నోఇతరాణి, శ్రద్ధయాదేయమ్, అశ్రద్ధయాదేయమ్ శ్రియా దేయమ్ హ్రియా దేయమ్ భియా దేయమ్, సంవిదా దేయమ్ ... ఈ వాక్యములను ... మీ ఉపన్యాసమును విరమించెదను-

ఓం శాంతిః

లెప్పర్ కమ్నాస్ (గేదర్లు)
... ... ఉన్నా ...

లక్ష్మీ అండ్ కో (ఏజంట్లు)
... ... అన్. ఆన్.
... (1) గాంధీనగరం బెజవాడ
(2) ... మార్వాడీ బజారు
సికింద్రాబాదు

రాష్ట్రభాషా విజ్ఞానాభివృద్ధియే స్నాతకుల ప్రథమకర్తవ్యము

(౹౮ డిశంబరునాడు ఓరుగల్లులో ని రా సారస్వతపరిషత్తులోని)

స్నాతకోపన్యాసము

శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు బి.ఏ.బి.ఎల్.

సహనావవతు సహనౌభునక్తు సహవీర్యం కరవావహై తేజస్వినా వధీతమస్తు మావిద్విషావహై ఓం శాన్తిః శాన్తిః శాన్తిః॥

అధ్యక్ష మహాశయా! సారస్వతోపాసకులారా! స్నాతకులారా!

"ఆంధ్ర నగరి" మనదగు ఓరుగల్లునందు ఆంధ్ర సాహిత్య పరిషత్తు యొక్క ద్వితీయ వార్షిక సమావేశము జరుగుట మనదానావహము గాక శుభచిహ్నమనియు దలచుచున్నాను. దాదాపు మూడువందల సంవత్సరముల వరకు కాకతీయ త్రిలింగ సామ్రాజ్యమునకు రాజధానియై సకల మత సంపదలకును విద్యా విజ్ఞానములకు నాటవాలమై నాగరికతయందు కాలపు కట్టిన రాజమౌళుకు మకుటాయమానమై విలసిల్లిన ఈ పట్టణమాంధ్రుల చరిత్రయందు ఉన్నత స్థానమునలంకరించుచున్నది. పరమ భాగవతోత్తముడగు పోతన కవియొక్క భక్తి పారవశ్యమునకాలంబనమైనసంగిన పవిత్రభూమి, మారన, విశ్వేశ్వర శివదేశికులు భాస్కర మంత్రి పండితారాధ్యుడు బాలిపోటి త్రిపురాంతకుడు, మంచన, గుణుతింగ కవి, వల్లభామాత్యుడు, వీరంవరకు శివభూవనము దగు విద్యానాథుడు మున్నగు కవి సత్తములు వికసింపజేసిన సాహితీకుసుమ సురభిళోద్యానము ఆనాటి "సప్తప్రాకారవిస్తృత మహాప్రస్థాన ఘంటాపథంబైన పట్టణము, తారకాముండలస్త బహాళంస్పమైన ప్రాకార రేఖయు, మేరు శైలము బోలిన పెద్ద గవనియు వారణఘటా ఘోటక శకటి కాభటకోటి సంకులంబైన రాజమార్గమును నేను కనంబడవు. భైరవస్థానము, చాముండేశ్వరీ మహానగరు, వీరభద్రేశ్వరాగారము మొదలగు శిలాసమన్వితమయ, పాండవులగుడి, శేషశయ్యాయం భూమిశిలలు మహా గోపురములు మాసిపడి ఏటనుండెనో చారిత్రక పరిశోధకులు తేల్చుట దాలి యుండుట కష్టము. ఇపుడాంధ్రీకృతమును లేదు. కీపుడీథి శిథిలావశేషములను నాటి సాసాలపై ఆనాడు గడియారమున ఘంటా ఘణత్కారములు మ్రోగిన నేడు గూబయు గూయుట లేదు. బనసు కాకతి పీఠము పదుసు రక్తముచే విరాజిల్లిన పోతనాది భక్తుల పాదధూళిచే పవిత్రమైన ఈ ఓరుగంటి మట్టి త్రొక్కి యుడుంగదుగునకు ధన్యమను అబ్బయును బోడమునకు గానను. ఇన్ని విధముల మనందరకు పురాచరిత్ర స్మారకమై ప్రస్తుత దీనతా స్మారకమై భావ్యున్నతి సూచకమై యుండ కరింపుని ఈ శిలా నగర మాంధ్ర సాహిత్య మున శాస్త్రర పొందుటకు సహజమే! ఇంతవరకు పండిత ప్రకాండులు కవిపుంగవులు సాహిత్య సేవకులు నేతలు సమావేశమైన నీసభయందు స్నాతకుల నుద్దేశించి కొన్ని మాటలు పలుకు భాగ్యం నాకు లభించుటచే నేను ధన్యుడను.

మహాజనులారా స్నాతకులారా, ఒకనాడు ఆంధ్ర సాహిత్యోద్యానముగ వెలసిన మనరాష్ట్రమున "తెలంగి లేదంగీ" యను గా నుడికి గురియై భోయి భాషగా పరిగణింపబడుచున్న యాంధ్ర భాషకంత గౌరవము గలదో దందరకుం గుదురు. ఖుతుబుషాహీ రాజుల కాలమునను వారి తర్వాత కొంత కాలమువరకును తెనుగు భాషకు గౌరవము తగ్గలేదు. కాని దేశ భాషలందు తెనుగు తెప్ప యను బహుమానమునకు జయనగర సామ్రాజ్యముచేబడసియు భక్త పోతనవంటి ధీమణుడగు హాలిక కవి నాకటికై కొసపోయి యల్ల కర్ణాటకి రాటకీచకుల కమ్మ" నని సాంత్వనము సలిన యాంధ్ర సరస్వతి కాలక్రమమున నట్టి పవిత్ర క్షేత్రమునకే కృసించి వాసి చెడినా. కాలము మారినకొలది మనసత్వములు మారుచుండును. భాషయు మారుచుండును. సారస్వతము సంఘముయొక్క యవస్థా భేదములను ప్రస్ఫుటింప జేయును మనకు సంఘము జీవనము ప్రతిబింబింప జేయు యద్దము. నేటి మన భాష మన భావములు మన కు టుపడిన సాహిత్యము మన దీనావస్థను చాటుచున్నవి. చారిత్రకముగ సంక్రమించిన ఈ యవస్థా భేదమునకు వగచుటచే లాభము లేదు. ఇక్కడ ఇంతకు ఈ పడిచిన మాతృభాషకే జాతియు వెల్లర్పటికి మరణ కాలదు. నేను జాతీయవాదిని. నేను రాజకీయ సాంస్కృతిక సాంఘిక సర్వవిధైక్యత భారత దేశమున కావశ్యకమనియు భారత మాతయొక్క ప్రశాంతుడుం దరికీ రెఠ్యైక్యే వనో.. అనేకత్వము... నటుంచబడు పవిత్రమగు కర్తవ్య మనియు హృదయపూర్వకముగా విశ్వసించు వారిలో నొకడను. ఐనను నాచూపు వేరవరకు సహస్రాబ్దముల చరిత్రములుగల దేశభాషాసారస్వతముల ప్రత్యేక సంస్కృతుల చివాలమిట్టి పోయి నాటుకొని పోయినందున వాటి నిర్మూలన నటించి వాటిని విస్మరించుటయు పొసగనేరదు. జాతియైక్యతకును ఏకభాషా భావనములకును ఏయవి నామాత్రసంబంధము నాకగపడదు. నేను పురోగామి శక్తులందగ్రస్థానము వహించి యాదర్శ ప్రాయమగు సంకీర్ణ ప్రజా ప్రభుత్వము గలిగి సామ్యవాద సంస్కృతికి నిదానమైన సోవియటు రష్యా ప్రజలు నానాజాతులకు చెంది నానాభాషలు మాట్లాడువారే. సోవియటు ప్రభుత్వము సరియైన స్వరూపమును దాల్చక పూర్వము నిరక్షరులై దలలో నుండు భాషలకు ప్రత్యేక లిపిజాలమును సృష్టించి భాషా స్వరూపముల సంస్కరించి దోహద మొసంగినవి

ఇప్పుడవి ప్రత్యేక సారస్వతములతో విరాజిల్లుచున్నవి. ఈ నానా భాషలు భాషా సంస్కృతులు ఏక జాతీయతా భావమునకే లోపము నాపాదింపలేదు. ఇవ్విధముగనే ప్రజలు నానా మతములందు వారివారి జాతీయత శోధనకు నాటంకమును గలుగ జేయలేదు. మనదురదృష్టమేమో కాని భాషాభేదములుగూడ మన జాతియైక్యతకొక గొప్ప యనివార్యమగు నాటంకముగా పరిగణింపబడుచున్నది స్వార్థమునకు నిరర్థకమే యట్లు తలంచుటలేదు. మనలో కొందరును వారికనుదింతురు కాని భారతజాతీయతయొక్క నిజస్వరూపమున కనుగుణ్యముగా అఖిల భారత కాంగ్రెసు సంస్థ భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సూత్రమును సంగీకరించి భాషా వైవిధ్యము జాతియైక్యత కడ్డురాదనుటను నిరూపించెను ఇట్టితరి మన మాతృభాషయొక్క యభివృద్ధికై పూను కొనుచు కృషిని అసూయాగ్రస్తులు తప్పుదిష్టానికి బుద్ధితోగ మరిం చు వారేవరును నిందింపజాలరు ప్రభుత్వవిద్యా ప్రణాళికలందు మనమాతృభాషకు తగిన స్థానము లభించవలయునను మనకోరికను జాతీయతా భావముతో విరుద్ధమని నిందించువారు జాతీయతా భావముయొక్క బురకాలను గప్పుకొని ఇతరదేశ భాషలకు తగినస్థానము లభించకూడదని వాదించు స్వార్థపరులు వారి విమర్శలచే జంకవలసిన పనిలేదు ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షల నేర్పరచి మాతృ భాషాజ్ఞానము నభివృద్ధిగావించు కొనని చ్ఛ యుంచువారికొక యవకాశమును గలుగజేర

జరిపైన భాషాసేవ గ్రాంచినది. అంజుమనెతరినిమ్మ ఉర్దూ హిందీ ప్రచారకసభ మున్నగు సభలు ఆయా భాషలందట్టి పరీక్షల నెప్పెట్టి భాషాసేవ చేయుచున్నవి. అంక్యమగనైనను మనమీ ప్రయత్నము కావించుట మిగుల శుభావహము ఈ సంవత్సరము (౨౨)మంది దరఖాస్తులు పంపి ఈ సా రి(౫౦)మం ది పరీక్షలవాసి (౪౪) మంది యుత్తీర్ణులైరి. ఈ ప్రయత్నము సంపూర్ణఫలమును బడయవలెనన్న రాష్ట్రములో విరివిగా ప్రచారము జరిగించి ఈ యునకాశమునలన పఠ ప్రయోజకముగాలాభమును బడయ వలయును. వయోజన విద్యను దేశమందు విస్తరింప జేయుటకు ప్రథమ సోపానము నిరక్షరులగువారిని అక్షరాస్యుల నొనర్చు ప్రయత్న మింతకంటె కష్టతరమై అధిక వ్యయ ప్రయాసము లతో గూడినది.

పరిషత్తు పరీక్షలో నుత్తీర్ణులైన స్నాతకులు దేశాభ్యుదయమున కత్యవసరమగు నీకర్తవ్యమును నెరవేర్చుటకు బద్ధకంకణులు కావలయును దేశమయొక్క జనసామాన్యము నావరించిన యజ్ఞానాంధకారమును చారద్రోలి జ్ఞానభాను కిరణ ప్రసారమును గ్రాంచుట నేడు మనదేశమున యుద్ధానంతర నిర్మాణముయొక్క ప్రాతి పదికగా ఏర్పడవలయును. ఈ ప్రాముఖ్యతను మహాత్మా గాంధిగారి ముఖ్యసేనొక్క విశదీకరించినారు. ఒక లక్షమంది కార్యకర్తలను గ్రామాలకు విద్యావిజ్ఞాన ఆర్థిక శారీర శాభ్యుదయమునకై సేవకులుగా తయారుచేయు కార్యక్రమమును మహాత్మా గాంధిగారు సిద్ధపరచుచున్నారు. దేశసేవకై యా తుర పడు యువకులందరికిది మంచి తరుణము

అట్టి కేంద్రమగు సంస్థ మనరాష్ట్రమున నేర్పడి కార్యకర్తలను సిద్ధ పరచి వారు అట్లు సిద్ధపరచలేకపోయినను మాతృభాషా పరీక్షలో ఉత్తీర్ణులైన నేటి పట్టభద్రులగు స్నాతకులందరికి నేను చేయునది. ఓ స్నాతకులారా! మీమీ గ్రామముల కేగి మీ గ్రామములందలి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చుటకును అక్షరాస్యులకు సాధారణముగా విజ్ఞానమును గలగజేసి నేటి ప్రపంచమున మనుష్యులనిపించుకొను యోగ్యతను కలిగించు ప్రయత్నములను గావించుడు. మీరు నిర్మాణాత్మక పట్టభద్రులు గానంచుక ఉద్యోగమునకు సంపాదించుకొను ఆశ నిమ్ము కాదింపక. మీకట్టి యవకాశము కలదు. దేశీయులు ప్రజాసంస్థలు మీకు తగిన సహాయము నిందరింతురని విశ్వసించుచున్నాను.

ఆంధ్రసారస్వత సేన నేడీవిధముగా చేయవలయునను విషయముపై యభిప్రాయమును వ్యక్తపరచుటకు నా కధికారము లేదు సారస్వత రంగమునందును ఇతరజీవితరంగములందువలెనే పరివర్తనమగు కాలాను గుణ్యముగ దృక్పథముల మార్పు గన్పడుచున్నది. గ్రాంథిక భాషవాదుల భాషా వాదము పాశ్చాత్యసాహిత్యానుకరణము అభ్యుదయ రచనము మున్నగు అనివార్య విషయములు ముందుకు వచ్చుచున్నవి. సారస్వత రంగమునకు జీవితముయొక్క ఇతర రంగములతో నత్యంత ప్రాత సాంకేతిక సంబంధము కలిగినది మనము తొక్కవలసిన శ్రేయస్కరమగు మార్గము "పురాణమిత్యేవ నసాధుసర్వం" అను పూర్వోక్తి యందలి వాఙ్మయని నిర్మాణము ఆధారము కావ

(౫ వ పేజీ చూడుడు)

[౫ వ పేజీ తరువాయి)

బడుటలేదు "సకలదేశజనులు" (People of all natiOns) అనునది అనేక పెద్దసంపుటాలుగా ప్రతిపుటలో చిత్రపటములతోసహా ఏనాడో ఇంగ్లీషులో ముద్రించినారు ఇదేవిధముగా ఒక్కొక్క ముఖ్య విషయానికొక జ్ఞానకోశము (Encyclopaedia)ఇంగ్లీషులోకలదు అట్టివిమనభాషలోను ఉండవలెనుకదా

మనలో చారిత్రిక పరిశోధనవృద్ధియగుచున్నది కానిమన తెలంగాణాలో మాత్రము అది అంత గాకానరాదు ఈ సీమలో శాసనాలు చదువగలవారిద్దరైనాఉన్నారోలేరో? తెలంగాణాలో అముద్రితమైన శాసనాలు ఒక వేయి అయినా ఉండవచ్చును కీ. శే, లక్ష్మణరావుగారు చనిపోవుటకు కొద్దికాలమునకు ముందొక సభలో తెలంగాణాలో చారిత్రిక పరికరాలు కొల్లలుగా ఉన్నవనీ వాటిని పరిశోధింపవలెననీ తెలిపియుండిరి లక్ష్మణరాయ పరిశోధక మండలివారు, కాకతీయ పరిశోధకమండలివారు, శ్రీశేషాద్రి రమణ కవులు. ఈవిషయములో కొంతపని చేసిరి. హైదరాబాదు ప్రభుత్వమువారు ౫౨ తెనుగుశాసనాలను ఉత్తమరీతిని ప్రకటించినారు., వారికి ధన్యవాదము లర్పిందు కొంటున్నాను.

మనకుఏవిషయమైనా తెలుసుకొను అవసరంకలిగితే మనంఇంగ్లీషువాఙ్మయాన్ని ఆశ్రయిస్తున్నాము. మనభాషలో వివిధపరిశోధనలకును విజ్ఞానానికీ పనికివచ్చు (Reference books) ఉద్గ్రంథాలను వ్రాయించి ప్రచురింపవలెను.

గిడుగు రామమూర్తిగారి వ్యావహారిక భాషావాద కాలము తర్వాత మనభాషకు ఒకస్థాయియేర్పడుటలేదు పాతకాలపు శైలికి ఆదరముతగ్గిపోయినది. చిన్నయసూరిదారిలో నడిచేవారు అరుదైపోతున్నారు కొత్తదారులంతా పద్మవ్యూహములోనికి భూల్ భులయ్యాలోనికీతీసుకొని పోతున్నట్లున్నది. విచ్చలవిడిగా ప్రతిజిల్లావారు తమ ప్రాంతీయాపభ్రంశములనూ ఏసనూ గ్రంథాలలో నింపివేస్తున్నారు. కాని విశేషముగా ఉత్తరసర్కారువ్యావహారికానికే చెలామణికలుగుతూఉన్నది అందుచేత తక్కిన సీమల వారికి ఉత్తర సర్కారీ ఏస ఒకవిధంగా గ్రాంథిక భాష అవుతూఉన్నది తెనుగులో చక్కని వచనం (Standard prose) కల పుస్తకాలేవయ్యా అని అడిగితే మనమేవి చూపించవలెనో యేమోతోచుటలేదు భాషా సేవకులీ విషయములో ఒక నిర్ణయమునకు వచ్చుటచాలా అవసరం.

మన లిపి లోపభూయిష్ఠముగాఉన్నది. దానిని సంస్కరించవలెను ఈచర్చ ప్రత్యేకముగా చేయదగిన దగుటచేత సూచించివదలుతున్నాను. సూచన మాత్రమే ఐయినను ఇది చాలా ముఖ్యమైనదని మాత్రం ఒత్తి చెప్పుతున్నాను.

ఇంగ్లీషు భాషాగ్రంథాలను ప్రచురించు కంపెనీలు చాలాకలవు.అందు కొన్ని తంతరాలనుండి ఖ్యాతిపొందినట్టి వికిసూకలవు. అట్టికంపెనీలు ప్రకటించు గ్రంథాలకు విలువకలదు. మన ఆంధ్రదేశములో ఈ ౪౦ ఏండ్లనుండి చాలాగ్రంథమాలలు పుట్టిత్వొందరగానే అంతరించెను విజ్ఞానచంద్రికా గ్రంథమాలవంటివే అస్తినాస్తి విచికిత్సా హేతువాదములో ఇరికియుండినప్పుడు తక్కినవాటినిగూర్చి యేమని ముచ్చటింపవలెను. మొత్తము తెనుగుసీమకై కనిష్ఠం ౨ లక్షల వాటాద్రవ్యముతో ఒక లిమిటెడ్ కంపెనీస్థాపితమై దానిద్వారా ఉత్తమములును. అవసరములును, ఉపయుక్తములును అగు గ్రంథాలను ప్రచురించిన అది శాశ్వతముగా ఉండుటయేకాక ఆకంపెనీకి లాభము కూడా రాగలదు. శ్రీయుత పింగిలి వేంకటరామా రెడ్డి దేశముఖుగారు కొన్ని మాసాలక్రిందట విజ్ఞానవర్ధినీ పరిషద్వార్షికోత్సవ సభాపతిత్వమును వహించినప్పుడు ఈభావమును వెల్లడించి తాము ఇట్టిదిస్థాపించుటకు సాయపడుదుమని వాగ్దత్తము చేసియుండిరి. వారితో సంప్రతించి వారిపై యీభారమింకను వేయకపోవుట మన పెద్దల లోపమే. ఇట్టి కంపెనీ స్థాపనమునుగూర్చి వివరముతెలుగునీము యుత్సాహించుచు నేయుండును.

మనలో ముద్రితమైన జీవితచరిత్రలు చాలాకొద్దిపాటివే. శ్రీకొమర్రాజు వారి దూరదృష్టిమూలాన కొన్ని ముద్రితమయ్యెను. కాని తర్వాత దానికి వృద్ధికానరాకపోయెను. ప్రజాసాహిత్యములో జీవితచరిత్రలుగొప్పస్థానము వహించును. మనబాలురు మనయువకులు ప్రపంచవీరుల చరిత్రలు చదివి దేశసేవకు బాగా సిద్ధము కాగలుగుదురు. "మహాజనోయేనగతఃసపంథాః" అన్నట్లుగా ఉత్తమపురుషుల జీవితాలు మనకు మార్గదర్శకములై యుండును. ఈ సారస్వతశాఖను మనము చాలావృద్ధిచేయవలెను.

భారతదేశమందలి ముఖ్యభాషలలోనివార్తాప్రచారములో [Journalism బహుశా ఆంధ్రులే వెనుకబడినవారైయుందురు. ఏపత్రికకుకూడా ౧౫ వేలకు మించిన చందాదారులున్నట్లు కానరాదు. సారస్వతాభివృద్ధిలోవై విధ్యము చాలా అవసరము. కథాపత్రికలు, బాలసాహిత్యము, స్త్రీలవాఙ్మయము, కళాసారస్వతము, విజ్ఞాన (Science) పత్రికలు మున్నగునవి బాగాప్రబలవలెను.

ఇంగ్లీషులో లెక్కలేనన్ని నిఘంటువులున్నవి. మనభాషలో ఎంతవరకు శిష్టవ్యావహారిక పదాలకు నిఘంటువులలో స్థానముండదో అంతవరకవి అసమగ్రముగానే యుండును. మన పూర్వకవులు ప్రయోగించిన పదాలలో నూర్లకొలది పదాలకు ఏనిఘంటువులోను ఇంతవరకర్థము వ్రాయలేదు.

ప్రకృతకాలములో మనము గ్రామజనాభివృద్ధికి పనికివచ్చు వాఙ్మయమును సిద్ధముచేయవలెను. అమెరికా క్రైస్తవమిషన్ వారు పల్లెలకు పనికివచ్చునట్టి ౬౦ గ్రంథాలను భారతీయభాషలలో ప్రచురింప సంకల్పించినట్లు ఇటీవలనే వింటిమి. అట్టిపద్ధతులపైన మనము ఉత్తమము సులభమునునగు చరిత్ర వ్యవసాయ విజ్ఞానార్థికాద్యుపయుక్త గ్రంథాలను ౧౦౦ వరకు వ్రాయించి వ్యాప్తియగునట్లు చూడవలెను.

పైనుదహరించిన కార్యాలకు ధనికులు ప్రధానముగా పూనుకొనిన అవి చక్కగా కొనసాగిపోగలవు. యూరోపు అమెరికాఖండాలలో విద్యాపీఠాలకు పుస్తకాలయాలకు, బళ్ళకు, పరిశోధనలకు లక్షలు కాదుకదా కొన్నిసమయములలో ఒక్కొక్కరే కోట్లకొలదిగా దానము చేసినారు. ఇంగ్లీషువారికి తమభాషపై కల అభిమానములో సహస్రాంశముకూడా మనకులేదు. ప్రతి జాతికిని తన మాతృభాషపై అభిమానమున్నట్లు సర్వత్రవ్యక్తమైనది.అరబ్బు తనభాష అమృతమనియు తక్కినభాషలంతా తనబంటు కాలిక్రిందిదుమ్ముతో సమానమనియుఅంటాడు. ఆర్యులు తమభాష దేవభాషఅనిరి. తక్కినవిమ్లేచ్ఛ భాషలనిరి. గ్రీకులు తమదే నాగరికభాషయనిరి. తక్కినవన్ని మోటు (Barbarian) భాషలనిరి. ప్రాకృతాలు విజృంభించిననాడు, తదభిమానులు సంస్కృతాన్నికూడా మెచ్చకపోయిరి.

"పరుషాస్సంస్కృతగుంఫాః

ప్రాకృతగుంఫోఽపి భవతి సుకుమారః (కర్పూరమంజరి)

అన్నాడు రాజశేఖరుడు. ఉర్దూ హిందీ భాషావాదులు ఏదోవిధముగా తమ భాషాదీక్షను యావద్భారతీయుల కిచ్చుటకై పోటీపడుచున్నారు ఇట్టిసన్నివేశములో ఆంధ్రులమగుమనకు మనభాషను కాపాడుకొనుట ప్రధానము. అందును మన నాయకులు మనయువకులు ఇతరసేవలతోపాటు భాషాసేవకూడా చేయుదురుగాక. అట్టిసేన విజృంభింపజేయుటకై ఈసారస్వతపరిషత్తు తోడ్పడుగాక. సార్వజనీనమై తెలంగాణావాసుల సాంస్కృతికాభివృద్ధికై త్యాగదీక్షతో కృషిచేసి అందరికిని ప్రీతిపాత్రమైన ఈసారస్వత పరిషత్తునకు హైదరాబాదు ప్రభుత్వమువారు విరివిగా ద్రవ్యసహాయముచేసి ఆంధ్రులందరిని ఆనందింప చేయుదురుగాక.

స. మ. వ. నిజాం ప్రభుత్వ ఆహార సరఫరా శాఖ వారిచే

యాద్దాష్టు వివరణము

7 బహిమన్ నాటి ఆహార సలహాసంఘ సమావేశమునకుగాను సభ్యులకు తెలియపరచుటకుగాను

ధాన్యమును ఖరీదుచేయుటకు యిజారా

1 బహిమన్ 1354 ఫ. నాటి నెం. 61 రు ప్రకటనద్వారా ప్రభుత్వమువారు ధాన్యమును పండించు రైతులకందరకు, తాను పండించిన ధాన్యమందు విక్రయార్హమైన దానిలో ఎంతభాగమైనను హైదరాబాదు కమ్మర్షియల్ కార్పొరేషన్‌కు తప్ప యితరుల కెవ్వరిచే అమ్మగూడదని ఆజ్ఞ యిచ్చినది. ఈ ప్రకటన చేయుటకు అవసరమేమనగా, గత సంవత్సరము యిట్టి పరిస్థితులలోనే రాష్ట్రమునందు 437000 టన్నుల వడ్లు పండియుండెను. కాని కార్పొరేషన్‌వారు బజారునందు 12600 టన్నుల ధాన్యము మాత్రమే కొనగల్గినది. లెవీధాన్యపు హుకుము ఫలితముగా ప్రభుత్వమునకు 71125 టన్నుల ధాన్యము లభించెను. ఈమాదిరిగా సర్కారీ గోదాములో దాఖలు అయిన ధాన్యము మొత్తము 83725 టన్నులు. దీనిఫలితముగా రాశన్‌బందీ అమలుపరచబడిన పట్టణములందు ఒక్కొక్క మనిషికి దినమునకు 4 చటాకుల బియ్యమునకుబదులు 3 చటాకులు మాత్రమే సప్లయి చేయబడినవి. అంతేగాక మరాట్వాడా మరియు కర్ణాటక ప్రాంతములయందలి పట్టణములలో బియ్యపుకొరతను గురించి నషికాయతులు వచ్చినవి. కాని ఆహార సరఫరా శాఖవారు వారికి ఏమాత్రము సహాయము చేయజాలకపోయిరి. ఈ యిక్కట్టులు కన్నిటికి కారణమేమనగా పెద్ద వ్యవసాయదారులున్ను వర్తకులున్ను బియ్యమును బజారునకు అమ్మకమునకు తేలేదు. ఈచెడ్డ అనుభవంలు అయినందున ప్రభుత్వమువారు యీసంవత్సరము మజిలిసు అమిలావారి యొక్క సూచనప్రకారము ఖానిగీలో బియ్యపు వ్యాపారమును రద్దుచేసి, ప్రతిరైతువద్దనుండి అమ్మకమునకున్న ధాన్యమును హైదరాబాదు కమ్మర్షియల్ కార్పొరేషన్ వారి ద్వారా

... ...

ఈరాష్ట్రము ఎన్నడునూ బియ్యము విషయములో స్వయం సమృద్ధముగా యుండలేదన్న విషయము నిచ్చట తెలుపుట అప్రస్తుతముకాదు. యుద్ధమునకు పూర్వము ప్రతిసంవత్సరము సగటున 65 వేల టన్నుల బియ్యము దిగుమతి జరుగుచుండును. 1354 ఫ. కొరకు ఇండియా ప్రభుత్వము హైదరాబాదుకు ప్రస్తుతము 5 వేల టన్నుల బియ్యమును మాత్రమే దిగుమతిచేసుకొనుటకు అంగీకరించినది ఇది రాష్ట్రావసరములకు బొత్తిగా చాలదు.

ధాన్యమును ప్రోగుచేయుటకై ఇజారాయిచ్చుపద్ధతి హిందూస్థానమునందు క్రొత్తదికాదు. గ్రెగరీ కమిటీవారు యీపద్ధతికి చాలా ప్రాధాన్యత యిచ్చి సిఫారసు చేసియున్నారు, ప్రస్తుతము బ్రిటిషిండియా రాష్ట్రములయందును దేశీ సంస్థానములందును యీపద్ధతి ఒప్పుకొనబడినది. ఫలితములను బట్టి గూడా యిది జయప్రదముగా కొనసాగించవచ్చునని ధృవపడుచున్నది.

1 బహిమన్ 1354 ఫ. నాటి నెం 61 రు ప్రకటనను గమనించినచో దీనివల్ల రైతులకు ఏవిధమైన నష్టమును కష్టమును కలుగకుండ ఏర్పాట్లు చేయబడినవని వ్యక్తము కాగలదు. ఇక్కడ అందలి రెండువిషయములు మాత్రము ఎత్తి చెప్పుచున్నాము. ఒకటి, బియ్యముగాని, ధాన్యముగాని ఖరీదు చేయుధరలు ప్రకటింపబడినవి. రెండు గ్రామములో రైతుకుండిన చిన్న అవసరముకొరకై ధాన్యమును కొనుటకు అమ్ముటకు హక్కు యివ్వబడినది. మరియు బలోతేదారు లకు వ్యవసాయ కూలీలకు వారి కూలిక్రిందికి ధాన్యముగాని బియ్యముగాని యిచ్చు అనుకూలమున్నది. రైతులు తాము ధాన్యమును అమ్ము పరిస్థితులలో హైద్రాబాదు కమ్మర్షియల్ కార్పొరేషన్‌కే అమ్మవలయునను ఒక్క నిర్బంధము తప్ప యితరచిక్కులేవియు లేవు.

ఈ ప్రకటన ఫలితముగా కమర్షియల్ కార్పొరేషన్ గోదాములలో గత సంవత్సరముకంటె అధికముగా బియ్యము వసూలైనందువల్ల, ప్రభుత్వ సరఫరాశాఖవారు బియ్యము ఆహారముగాగలవారికి ఎక్కువ సేవచేయగలుగునని ప్రభుత్వమువారు నమ్ముచున్నారు.

బీదవారికి ఆహారసహాయము

మహాఘనత వహించిన ప్రభువుగారు అనికలాభాలపన్నులోనుండి బహు బీదల ఆహార సహాయార్థమై ఈ సంవత్సరము ౧౨౫లక్షల రూపాయిలు వ్యయము చేయుటకు మంజూరి యిచ్చియున్నారు. ఈ ధనమును ఎట్లు వ్యయపరుపవలయునని పైనాన్సుశాఖవారు సరఫరాశాఖవారిని అడిగియున్నారు- యీ విషయము ౧౩ బహిమన్ ౧౩౫౪ ఫ. నాడు సమావేశమైన మజిలిసు అమిలాయందు యీ క్రింది విధముగా ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

౧. ఈ ధనము జిల్లాల కన్నిటికి వాటివాటి జనసంఖ్యనుబట్టి విభజింపవలయును.

౨. ధాన్యముగాని, అన్నమునుగాని ఉచితముగా పంచిపెట్టగూడదు, అర్హులైనవారికి చౌకగా అమ్మవలయును. అనగా బజారు ధరకంటె రూపాయికి ఒకటి, రెండు శేర్లు జొన్నలు ఎక్కువగా యివ్వవలయును.

౩. అర్హులను ఎన్నుకొనుట స్థానిక కమిటీలద్వారా జరుగవలయును ఈ కమిటీలలో అనధికార సభ్యులుగూడ కలిసి యుందురు

౪. ఈపద్ధతి నగరమునందున్ను దినములలోను, గ్రామములయందు రైతులు కానివారున్నూ, కూలివారున్నూ ఆహారధాన్యముల యిబ్బంది ననుభవించుచున్న సమయమున్నూ అమలుపరచవలయును

౫. ఈ పన్నెండున్నర లక్షల రూపాయిలలోనుండి, కరువుబడిన, [illegible] చెడిపోవు పరిస్థితులకును కొంత ప్రత్యేకించి అట్టిసమయములలో [illegible] సహాయార్థము దాని నుపయోగించవలయును.

౬. ఈ చౌకదుకాణములనుండి గిర్నీలలో కార్ఖానాలలోను పనిచేయువారు లాభము పొందకుండునట్లు చూడవలయును. ఎందువల్లననగా, వారి బాగోగులు చూచుకొనుట గిర్నీల, కార్ఖానాల యజమానుల [illegible] అయియున్నది.

౭. ప్రతి తాలూకాలోను జిల్లాలోను యీ ధనముతో అతిచౌకగా ధాన్యమును కొనుటకును అమ్ముటకును అనగా మిక్కిలి బీదవారున్నూ ప్రదేశములలో జొన్నలకు బదులుగా, రాగులు, లఘ్మా, [illegible] ఉలవలు లేక పెసలు అమ్మకము చేయవలయును.

ఇప్పుడు యీవిషయమున కేంద్ర ఆహారసలహా సంఘమునందు [illegible] యము తీసుకొనవలసియున్నది.

౨వ పేజీ చూడుడు

కరీంనగరం ౧౯-౨-౫౪

గోల్కొండ పత్రికా సంపాదకులకు; వందనములు

అయ్యా, శివిగల్లా నిమయాంగ జరిగే అత్యాచారాల నివరీసము. అందులో ఒకటి మొన్న నేను కన్నులార చూచిన విషయం క్రింద మనవి చేయుచున్నాను.

దయచేసి మీ పత్రికలో ప్రచురించి పెద్దలగు జిల్లా ఆఫీసర్లకు, [illegible] పరచగలరు.

ఇట్లు
రామారావు

తోటపల్లి కరీంనగరం జిల్లా ౧౫ ౨-౫౪

తా॥ సుల్తానాబాదులో చేరిన పూసాల్ అను గ్రామములో సేగేలావని నేరదారుగారికు అమానోద్దీను మక్కా నసూలు విమయం వచ్చి పూసాల్ పట్వారి కుమారు (౨౦ యేండ్ల వయస్సు) ను ౨ దినములలో మక్కా అన్ని వసూలు చేయుటకు గట్టిగా తాకీదు చెప్పిరుగాని పట్వారి పంజలతో [illegible] గట్టిగా చెప్పుచుండగా నీవెందుకుండలేదని పెద్దపెద్ద మాటలతో తిట్టు ప్రారంభించెను. పట్వారి యొక్కవ మాట్లాడబోతు, జాగ్రత్త అనగా పైకి అమానోద్దీను బూటుదెబ్బలు కొట్టెను, పట్వారి సుల్తానా మకొచ్చి తహసీల్దారు గారు ౨ మైళ్ళదూరములో దస్తరముపై నుండగా మున్సిఫ్‌లో ఇన్స్పెక్టర్ ఉన్నారు తెల్లవారి తహసీల్దారు వచ్చి అమానోద్దీనును పిలిపించగా చాలా భయపడుచు రాగా తహసీల్దారు ఆతని విన్న విమరుచు కొంతసేపు కొని పూసాల్ వచ్చెను. మొత్తం పట్వారి దఫర్ తనిఖీ చేయగ యేమి తప్పు దొరకక పట్వారిని వెంటబెట్టుకొని సుల్తానాబాదు చేరెను. మొత్తానికి పట్వారీకిని ఇన్స్పెక్టరు గారికి జీనావా తెలిపెను.

నీటిగోట్టాల పన్నుల హెచ్చింపు

మహబూబునగరు ౨౦-౧౨-౫౪

పూర్వము ప్రజలసౌకర్యార్థమై పబ్లిక్ కొల్లాయిలు (నీటిగొట్టాలు) అచ్చట పురపాలకవారు నాటినిండా ఉంచి నిర్బంధముగా ఇండ్లలో కొల్లాయిలు పెట్టించుచున్నారు. అర్జంటు పైపుగ కొల్లాయిలకు ఇంతకుముందు ప్రతినెలకు రు ౧-౮-౦ ఏర్పాటు చేసియుండిరి. ఈసంవత్సరము ఆపన్నును రెండింతలు కేని పెంచుటకై ఆలోచనలు ఏర్పాటుకనే నమూనా చేయుచున్నారు. ప్రజలు తాలూక్దారుగారికి, సిటీఇన్స్పెక్టరు అధికారులకు దరఖాస్తులు పెట్టుకొన్నారు కాని ఫలితము లేదు.

SHARLA SNUFF
శరళ-స్నఫ్
SHARLA SNUFF Co.
శరళ నస్యము
నిర్మలమైన పొగాకుచే తయారుచేయబడినది. ఒకసారి ఉపయోగించి చూచిన దానిగుణము మీకు తెలియును.
ప్రతి దుకాణమునందు దొరకును

ఇండియా టీ అభివృద్ధి
పదిలక్షల యకరాలలో పదిలక్షల కార్మికులు
ఇండియన్ టీ
ప్రపంచ ప్రముఖ పానీయము

ఇండియా టీలలో అత్యుత్తమము
లిప్టన్స్
గ్రీన్ లేబుల్

తెనుగుతల్లి

డిసెంబరు సంచిక విడుదలైనది [illegible] చక్కని రూపములో వచ్చినది. [illegible] యాంతరము అత్యవసరముగా [illegible] [illegible] వసూలు చేయబడును.

ఇక్కడి తాలూకా ప్రధమ ఆంధ్రమహాసభ నిజామాబాదులో ౪-౩-౫౪ బహిమన్ ౨౪ తేదీన అఖిల తాలూకా సమ్మేళనము అయినది [illegible] గారి అధ్యక్షతన జరుగును.

ఆంధ్రవైద్యమండలి అధ్యక్షుల నిరాహారదీక్ష

ఆంధ్రవైద్య మండలి సభ్యులై యుండియూ ఆంధ్రవైద్య మండలివారి తీర్మానమునకు విరుద్ధముగా [illegible] భారతీయ వైద్య మహాసభకు [illegible] లక్ష్మీపతిగారు వ్యక్తిగత గౌరవము కొరకు [illegible] సంఘ గౌరవమును [illegible] వ్యవహరించుచున్నందుకు ఆంధ్ర వైద్య మండలి అధ్యక్షులైన శతావధాని శ్రీవేదాల తిరువేంగడ రామానుజస్వామిగారు ౨౬-౧౨-౫౪ తేదీ నుండి [illegible] గోల్కొండపత్రిక [illegible] నిరాహారదీక్ష వహించినారు.

[illegible] శతపథి
ప్రధానకార్యదర్శి

మ.ఘ.వ.నిజాం ప్రభుత్వపరిగణన శాఖవారిచే సంపాదితము

౧౩౫౪ ఫ. సా॥ ఖరీపు ఆబీలలో సాగుచేయబడిన భూమి ఆనవారి పంటల వివరములు తెలుపుపట్టిక

వరుస నెం	జిల్లా పేరు	జొన్నలు			సజ్జలు			మొక్కజొన్నలు			వరి			చిల్లరధాన్యాదులు			మొత్తము పంట టన్నులలో
		వైశాల్యము	ఆనవారి	పంట	వైశాల్యము	ఆనవారి	పంట	వైశాల్యము	ఆనవారి	పంట	వైశాల్యము	ఆనవారి	పంట	వైశాల్యము	ఆనవారి	పంట	
1	అత్రాఫుబల్దా	137361	0-6-11	17855	45504	0-10-1	5840	17111	0-4-1	1430	38124	0-6-9	11459	37898	0-5-10	2883	39467
2	నిజామాబాద్	70000	0-9-4	15157	41	0-6-0	3	48625	0-9-2	8062	136857	0-10-6	64072	29679	0-8-6	8288	87582
3	మెదక్	81635	0-9 0	18365	2696	0-7-11	279	78407	0-9-6	15199	95970	0-8-5	36713	36474	0-7-2	3387	68943
4	బాగాత్	29331	0-7-8	3430	11707	0-6 6	982	9806	0 6-7	1827	11050	0-7-8	3804	4538	0-7-0	416	9959
5	మహబూబునగర్	339023	0-7-8	53856	181934	0-7-8	13181	1586	0 7-10	247	103537	0-8-9	40697	185649	0-7-10	18967	126897
6	నల్లగొండ	214521	0-6-3	24879	283501	0-8-6	31448	15118	0-5-8	797	105294	0-9-4	39501	47630	0-6-6	4082	100657
7	వరంగల్	93725	0 10-5	18240	39991	0-8-4	4336	41436	0 8-2	8801	1037438	0-8-6	48150	18163	0-7-9	1334	75861
8	కరీంనగర్	295186	0 7-10	32915	758	0-8-2	81	140748	0-9-6	14940	77610	0-9-4	35650	9462	0-7-9	949	94585
9	ఆదిలాబాద్	346101	0 8-6	51592	1383	0-7-9	140	35331	0-4-6	2141	33397	0-6 11	17400	6278	0-5-9	449	78712
10	ఔరంగాబాద్	188236	0-8-6	20557	377898	0-8-8	40599	2897	0-6-8	268	2922	0-4-4	613	9612	0-7-6	987	62974
11	పర్భణి	374079	0-7-10	54661	20903	0-8 5	2299	1086	0-5-8	95	15315	0-4-9	1665	6982	0-7-5	649	59869
12	నాందేడ్	615460	0-11-2	125879	515	0-11-1	72	1644	0-8-3	93	29365	0-7-3	8793	5381	0-7-10	546	135363
13	బీడ్	99291	0-8-0	14880	289651	0-8-3	30102	1284	0-8-6	261	6627	0 7-4	2061	21015	0-8-7	2842	69646
14	గుల్బర్గా	140945	0-7-10	17594	242636	0-9-1	25252	855	0-4-6	82	49044	0-6-10	9919	136859	0-5-0	12085	64932
15	రాయచూర్	306459	0-6-7	47339	214451	0 7-8	20180	214	0-4-9	21	39855	0-7-2	6863	221895	0-6-11	30082	103935
16	ఉస్మానాబాద్	150217	0-8-10	28994	92028	0-7-5	9194	3098	0 6 3	4013	22695	0-6-9	4475	18667	0-6-2	1105	39181
17	బిదర్	303539	0-9-0	49217	79394	0-9-0	6497	878	0-9 0	112	34445	0 5-1	7223	50557	0-9-0	4781	67780
	మొత్తము	3765619		582410	1832986		190435	394008		49289	989791		338558	978116		99905	1252597

నోటు:— (౧) పై జిల్లాలో పంటయొక్క అంకెలు టన్నులలో యివ్వబడినవి.
(౨) ౧౩౫౩ ఫసిలీలో పైన కనుబరచిన ధాన్యములు ఖరీఫ్ అబీ ఫసళ్లలో (౭౬౫౯౦౦౦) ఎకరముల వైశాల్యములో సాగుచేయబడెను. ఈసంవత్సరము యీ వైశాల్యము (౭౫౫౬౦౦౦) మొకరములున్నవి. ఈ విధముగా (౧౦౦౦౦) ఎకరముల భూమి ఎక్కువ సాగుచేయబడినది.
(౩) ౧౩౫౩ ఫసిలీలో పప్పులక్రింద (౨౮౫౩౦౦౦) ఎకరములుండగను ఈసంవత్సరము (౨౯౫౧౦౦౦) ఎకరములున్నది. కనుక పప్పులక్రింద సుమారు ౫ లక్షల ఎకరములు ఎక్కువ సాగుచేయబడినది.
(౪) ౧౩౫౩ ఫసిలీలో ప్రత్తి (౩౭౭౯౦౦౦) ఎకరములలో వేయబడియుండెను. ౧౩౫౪ ఫసిలీలో యిది (౧౩౭౫౦౦౦) ఎకరములున్నది. కనుక సుమారు ౨౦ లక్షల ఎకరములు తక్కువ అయినవి.
(౫) ౧౩౫౩ ఫసిలీలో వేరుశనగక్రింద (౩౦౯౫౦౦౦) ఎకరములు సాగయ్యెను. ౧౩౫౪ ఫసిలీలో సుమారు ౫ లక్షల ఎకరములు తగ్గినవి.

గులాం అలీ
మదద్‌గార్ నాజిం రసద్ సేగ ఆబాద్ షుమార్

ప్రకటన

స. మ. వ. శ్రీ నిజాం ప్రభుత్వ

నం. ౬౧ సరఫరా శాఖ
౧ బహమన్ ౧౩౫౪ ఫ

౧౩౫౦వ ఫ.లీ హైదరాబాదు రక్షణ నియమావళి ౭౨ వ నియమము యొక్క రెండవ నియమము ననుసరించి ఇవ్వబడిన అధికారముక్రింద సదరి యాజం బహద్దుర్ బ ఇజ్లాసె కౌన్సిల్ ఈక్రిందివిధముగా ఆజ్ఞాపించుచున్నారు.

౧ ఈ ఆజ్ఞ ఇందివ్వబడిన అనుబంధము లో పేర్కొన్న ప్రాంతములకు ఇది జరీదాలో ప్రకటింపబడిన తేదీనుండి అమలులోనికి వచ్చును.

౨ ఈ ఆజ్ఞలో—

వ్యవసాయదారుడు అనగా అనుబంధములో పేర్కొనబడిన ప్రాంతములలో పట్టాదారుగా గాని, షిక్మీదారుగా గాని, హిస్సేదారుగా గాని, ఆసామీ షిక్మీగా గాని, గిర్వీదారుగా గాని, మరేవిధముగా గాని వ్యవసాయ భూమిలో ధాన్యము పండించువాడు.

౩ (౧) ౧౩౫౩ వ ఫ. దై ౩ వ తేదీనాటి ఆహారధాన్య కంట్రోలుఆర్డరు నం. ౧౫ లో ఏమున్నను ఏవ్యవసాయదారుడు కూడ హైదరాబాదు కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్ కు గాని, దాని అనుమతిపొందిన ఏజంటుకుగాని తప్ప మరెవ్వరికిని ధాన్యముకు బియ్యమును అమ్మరాదు. మరేవిధముగాకూడ ఇతరుల కివ్వరాదు.

వివరము:—ఋణముక్రింద ధాన్యముగాని, బియ్యముగాని ఇచ్చుటకూడ ఈ ఆర్డరు ననుసరించి అమ్ముటయేయగును. కాని బలుతేదార్లకుగాని, పలేళ్లకు గాని వారికూలికి బదులుగా ఇచ్చినధాన్యము ఆసామీ షిక్మీలు బటాయీ పద్ధతి ననుసరించి భూస్వామికి ఇచ్చుధాన్యము దీనిక్రిందకురాదు.

ఇస్తెస్నాత్.— ఈ దఫాలో ఉన్నదేదియు ఈక్రిందివారికి చెల్లదు.

(అ) ౧౩౫౩వ ఫసలీ ఆహారధాన్య సేకరణ లెవీ ఆజ్ఞ నం. ౨ క్రింద ప్రభుత్వమునకు ఇచ్చు లెవీ ధాన్యము.

(ఆ) ఒకే గ్రామములో ఉండు వ్యక్తులు ఆహారముకొరకును, విత్తనముల కొరకును చేయు అమ్మకము.

(౨) ౧౩౫౩ వ ఫ. తీ ౬౨ నంబరుగల సరఫరాశాఖ ఆహారధాన్యముల ధరల కంట్రోలు ప్రకటనయొక్క ౨ వ అనుబంధములో పేర్కొనబడిన మార్కెట్లలో హైదరాబాదు కమర్షల్ కార్పొరేషన వారికి ధాన్యము లేకబియ్యము అమ్మబడినచో సదరు అనుబంధములో చూపబడిన ధరలు ఇవ్వబడును. చాల హీనస్థితిలోవున్న దొడ్డుధాన్యమునకు, దొడ్డుబియ్యమునకు ధాన్యమైనచో పల్లాకు ౨౪ వరకును, బియ్యమైనచో పల్లాకు ౩౪ వరకును తగ్గించవచ్చును. పైన పేర్కొనబడిన మార్కెట్లుకాక ఇతరచోట్ల హైదరాబాదు కమర్షల్ కార్పొరేషన్ ఏజంట్లకు అమ్మబడు ధాన్యము అక్కడనుండి అనుబంధములో పేర్కొనబడిన దగ్గరబజారుకు తీసుకొనివెళ్ళుటకు అగు ఖర్చు మినహాయించబడును. హైదరాబాదు కమర్షల్కార్పొరేషన వారు మోతమదె రసద్ యొక్క సన్నతితో కొన్నిగ్రామములకూటములకు ధాన్యముయొక్క ధరలు పై ఆర్డరులోని ధరలనుండి ఓబార్బర్దారీ తీసివేసి నిర్ణయింపవచ్చును. అట్లునిర్ణయింపబడినధరలకు హైదరాబాదుకమర్షల్ కార్పొరేషన్ వారి ఏజెంట్లు ఆయాప్రాంతములలోధాన్యమును, బియ్యమును కొందురు.

౪ (౧) ౧౩౫౩ వ ఫ లీ ఖుర్దాదు ౨౧ వ తేదీనాటి ౬౯ నంబరుగల సరఫరాశాఖవారి నోటిఫికేషన్లలో కొన్ని ఆహారధాన్యములు ఒకజిల్లానుండి మరొకజిల్లాకు రాకపోకలనుగూర్చి ఏమున్నను ఈక్రింద పేర్కొనబడిన సందర్భములలో తప్ప మరేసందర్భమునను ఏవ్యక్తియు ధాన్యమునుకాని, బియ్యమును కాని గ్రామముయొక్క సరిహద్దులనుండి బయటకు తీసికొనివెళ్ళరాదు.

ఇస్తెస్నాత్ :— ఈ దఫాలోనున్నదేదియు ఈక్రిందివారికి చెల్లదు.

(అ) ౧౩౫౩ ఫ. లీ నం. ౨ లెవీ ఆర్డరుక్రింద కూడబెట్టిన ధాన్యముయొక్కయు, బియ్యముయొక్కయు మార్పు.

(ఆ) మోతమద్ సాహెబ్ రసదు యొక్క ఆజ్ఞక్రింద తీసికొని వెళ్ళబడు ధాన్యము బియ్యము.

(ఇ) హైదరాబాదు కమర్షల్ కార్పొరేషన వారు గాని వారి ఏజంటుకాని తీసికొని వెళ్ళు ధాన్యము బియ్యము

(ఈ) తాను కాపురములేని ఊర ధాన్యమును పండించి తన గ్రామమునకు రైతు తీసికొనివెళ్ళు ధాన్యము.

(ఉ) హైదరాబాదు కమర్షల్ కార్పొరేషనుకు గాని దాని ఏజంటుకుగాని అమ్ముటకై తీసికొని వెళ్ళబడు ధాన్యము బియ్యము

(ఊ) గిర్నికట్టించుటకు తీసికొని వెళ్ళబడు ధాన్యము,

(ఆ) (ఊ) క్రిందవచ్చు సందర్భములో ఏగ్రామమునుంచి ధాన్యములేక బియ్యము తీసికొని వెళ్ళవలసి యున్నదో సదరుగ్రామముయొక్క గ్రామోద్యోగులకు వ్రాతమూలకముగా తెలియజేసి సరుకుయొక్క పరిమితి, తీసికొని వెళ్ళబడు గ్రామముయొక్క పేరువ్రాసి దానికి రసీదు పొందవలెను. (ఉ) క్రింద వచ్చు సందర్భములో సరుకు అమ్మకము ఐనపిదప దానికి హైదరాబాదు కమర్షల్ కార్పొరేషన్ ఏజంటుయొక్క రసీదును గ్రామోద్యోగులకు చూపించవలెను. (ఊ) క్రిందవచ్చు సందర్భములకు గిర్ని పట్టించినతర్వాత వచ్చిన బియ్యము యొక్క పరిమితి హైదరాబాదు కమర్షల్ కార్పొరేషనకు లేక దాని ఏజంట్లకు అమ్మినట్లయితే దాని వివరములు లేక తనగ్రామమునకు బియ్యము తెచ్చుకొన్నచో దాని వివరములు తెలియజేయవలెను.

ఇస్తెస్నాత్:—(౨) ఈదఫా క్రింద ఉన్నదేదియు ౧౩౫౩ ఫ, లీ [illegible] నంబరుగల నోటిఫికేషన్ ఆర్టికిల్స్ [illegible] కంట్రోలుఆర్డరుక్రింద ప్రయాణీకులకు ఇవ్వబడిన రియాయతునకు చెల్లదు.

(౨) ఉదఫానుసరించి ఏవ్యక్తి దగ్గరనుండియైనను వ్రాతమూలకమైన దరఖాస్తు వచ్చిన వెంటనే రసీదు ఇవ్వవలెను.

(౩) ఈ ఆర్డరు క్రింద ఏవ్యక్తికడనైనను ధాన్యములేక బియ్యము కొను హైదరాబాదు కమర్షల్ కార్పొరేషన్ యొక్క ప్రతిఏజెంటు తానుకొన్న ధాన్యములేక బియ్యమునకు వెంటనే రసీదు ఇవ్వవలెను.

౫ ధాన్యపుగిర్నినడపు ప్రతియజమాని లేక మేనేజరు ఈక్రిందివిధముగా చేయవలెను.

(అ) తనగిర్నికి తీసుకొని రాబడిన ధాన్యముయొక్క పరిమాణము, తీసుకొనివచ్చిన మనిషిపేరు పతా, బియ్యముయొక్క పరిమాణము గిర్నిపట్టగావచ్చిన నూకలు. ఊక ఇవన్నియు తీసుకొని వెళ్లిన మనిషిపేరు పతా తెలుపు ఒక రోజునారి రిజిష్టరు ఉంచవలెను.

(ఆ) ప్రతి ఫసలీ నెల చివరకుపైన అ లో చెప్పబడిన వివరములతో ఒక తఖ్తా తయారుచేసి గిరి, ఉన్న తాలూకా తహసీల్దారుకు ౬ తారీఖు లోపుగాపంపవలెను.

౬ ఈఆజ్ఞసరిగా అనుసరింపబడునట్లు చూచుటకుగాను మోతమద్ సాహెబ్ రసదు పూర్తిరాజ్యములోను, తాలూక్దారు, దువ్వం తాలూక్దారు,తహసీలుదారు తమతమ హల్కాలలోను.

(అ) ఏవ్యక్తిదగ్గర ఉన్నట్టియు లెక్కలను పుస్తకములను తనిఖీచేయవచ్చును, చేయించవచ్చును.

(ఆ) ఈ ఆజ్ఞకు వ్యతిరేకముగా జరుగుచున్నదనిగాని జరుగబడనున్నదనుగాని అనుమానమున్నయెడల ఏ ఇల్లుఅయినను ప్రదేశమైనను ప్రవేశించి వెతకవచ్చును. లేక ఎవరిచేనైనను వెతికించవచ్చును.

౭ ఈఆజ్ఞకు వ్యతిరేకముగా ప్రవర్తించిన వారికి ౩ ఏండ్లశిక్షగాని జుర్మానాగాని రెండునుగానీ వేయబడును. అట్టిధాన్యమునుగాని బియ్యముగాని ప్రభుత్వము జప్తు చేసుకొనవచ్చును.

అనుబంధము (ఒకటవ దఫాను చూడుడు)

౧. మెదక్ జిల్లా అంతయు
౨. మహబూబ్ నగర్ జిల్లాఅంతయు
౩. నల్లగొండ జిల్లాయంతయు
౪. నిజామాబాద్ జిల్లాయంతయు
౫. వరంగల్ జిల్లాయంతయు
౬. కరీంనగర్ జిల్లాయంతయు
౭. ఆదిలాబాదు జిల్లాలోని నిర్మల్ లక్సెట్టిపేట్, చిన్నూర్ తాలూకాలు ఖానాపూర్ పాయిగాలోని ఎల్గార్పు
౮. బాగాత్ జిల్లాలోని బాగాతు తాలూకా
౯. అత్రాఫ్ బల్దాజిల్లా
౧౦. రాయచూర్ జిల్లాలోని గంగావతీ,ఆలంపూర్, కొప్పల్,తాలూకాలు
౧౧. గుల్బర్గాజిల్లాలోని కొడంగల్ మాదిర్ కోస్గి,తాలూకాలు
౧౨. నాందేడ్ జిల్లాలోని దగ్లూర్ ముధోల్ బిలోలి తాలూకాలు.

The MOTORIST and his Watch!

మోటారిస్టు – ఆతనిగడియారము

రోజూ ఉపయోగించే గడియారమే, మోటారు నడుపుటు, [illegible]

న్యూ కాంబక్ ౨ గ్యారంటీడ్ రూ.100

వెస్టెండు వాచ్ కంపెనీ బొంబాయి - కలకత్తా
WEST END WATCH CO.
BOMBAY • CALCUTTA

దగ్గును వుపేక్షచేయుట ప్రమాదకరము

దగ్గును వుపేక్షచేయుటవలన న్యూమోనియా బ్రాంకైటిస్, క్షయ మొదలైన ప్రమాదకరమగు వ్యాధులు కలుగగలవు. దగ్గును [illegible]

Kaspho

దగ్గునివార్పించగల అద్భుతమైనమందు
[illegible] ఆయుర్వేదాశ్రం ఫార్మసీ లిమిటెడ్.
[illegible] హైదరాబాదు (దక్కన్)

తెల్లవెంట్రుకలు

నల్లపడుటకు గ్యారంటీ తైలం

మొదటికి చలువచేసి, తెల్లవెంట్రుకలను శాశ్వతముగ నల్లపరచును, 1 సీసా రూ 2 వి పి 0-12 0 అనేకమందులు దర్శించి బయటు [illegible] 30 సం॥ ప్రఖ్యాతిచెందిన, [illegible]

నపుంసకత్వతైలం - మంరకం

[illegible] సీసా రు 25 వి పి 0-12-0 [illegible] పంపబడును.

డాక్టర్ రత్నం అండ్ సన్సు
[illegible] హైదరాబాదు దక్కన్

యువకుడు [illegible]

చందా వివరాలు
సంవత్సరము చందా ౮ హాలీరూపాయిలు
ఆరు నెలలకు ౪ రు ,, ,,
బిటిషిండియాకు చందా 2 శల్లారు రూ.
విడి ప్రతి ౦-౧-౪
ప్రాత పత్రిక వెల ప్రత్యేకము

Vol 19 — No 65

గోలకొండపత్రిక
Golkonda Patrika

Published on every Monday and Thursday· Hyderabad·Dn·

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

28—12—1944

ని.రా: ఆంధ్ర సారస్వత పరిషత్తు ద్వితీయ మహాసభ

ఆహ్వాన గేయము

తెలంగాణపు రచయితలారా
తెలుగు రసికులారా ॥ఓహో॥
వీనుల విందగు వార్త చెప్పెదను
వినుడయ్యా అంతా ॥మీరలు॥
ఉదయరాజు రాజేశ్వరరాయుడు
ఓరుగల్లునందు ॥మన॥
సారస్వత పరిషత్తు సభలను
జరుప బూనినాడు
సమర్థులగు అభిమానులెందరో
సాయము జేశారు ॥అతనికి॥
సుప్రసిద్ధులగు విద్వత్కవులు
సురవరము వారు
సభల కన్నిటికి అధ్యక్షులునై
సాగించా గలరు ॥పనిని॥
ప్రజా సంస్థలను ప్రాణతుల్యముగ
భావించెడివారు ॥మదిని॥
రాజ బహద్దూర్ రెడ్డిగారు
ప్రారంభించెదరు ॥సభల॥
పరీక్షలందున జయము బడసిన
బాలుర కందరకు
బూర్గులవారు పట్టము లిచ్చి
బోధించాగలరు ॥నీతుల॥
వివిధ శాఖలలో మనరాష్ట్రమున
విఖ్యాతిని గన్న
పండితవర్యులు శాఖాధ్యక్షులు
ప్రత్యేకముగాను
ఖండవల్లి కార్యదర్శులై
గడియారము వారు
చరిత్ర యంతయు చాటపెట్టుటకు
సంకల్పించారు॥
తెలంగాణుల రచనల వివరము
తెలియజెప్పుటకును
శేషులపలి రామానుజరాయుడు
దీక్ష వహించాడు
అందరికీ చిరపరిచితులైన ఆదిరాజువారు
ఆంధ్ర శాసనముల ప్రదర్శనంబును
ఆరంభించెదరు
వర్ణించుటకు వీలుగానిది వైజ్ఞానిక శాఖ

ఇల్లిందలవారధ్యక్షులు దానికి
ఇంకేమి కొదవ॥
తెనుగుపత్రికను బడసినవారు
తెలంగాణ వారు
వద్దిరాజు సోదరులు సభలకు
వచ్చెద మన్నారు ॥తప్పక॥
ఆంధ్ర పితామహు నాశీర్వాదా
లన్నిట నున్నాయి ॥మనకు॥
కళల నన్నిటినీ ప్రదర్శించెదరు
కళాసమితివారు ॥స్థానిక॥
బుర్రకథలు జంగంకథలు
బోలెడు ఉన్నాయి
ఏమేమి జరుగునో ఎట్లుజరుగునో
ఏమని చెప్పుదును॥
కవిసమ్మేళన మెచ్చట జరుగునో
కాస్త వినుడు మీరు
ప్రతాపరుద్రుని పేర నిప్పటికీ
ప్రఖ్యాతిని బడసి
ప్రాతదయ్యెను కాకతీయుల
ప్రతిభను చాటుదును
కోలుపోయిన ఉన్నతి కేడ్చెడు
కోటభాగమందు ॥కూలిన॥
పూర్వ గాథలు స్మరణకురాగా
పొంగి పొరలివచ్చు
దుఃఖావేశము నాపగలేక
దుఃఖార్ణవమునబూని
కావ్యగానమును చేయదలచిరి
కవులెల్లరుగూడి ॥మన॥
కాళోజీ నారాయణరావు
కార్యదర్శిగాను ॥ఉత్సవ
పాటరూపమున నాహ్వానంబు
బంపుచునున్నాడు ॥మీకు॥
మాతృభాషయెడ మీకందరకు
మమత యెంత గలదో
సభకువచ్చి భక్తితో జగతికి
చాటి చెప్పుడయ్యా॥

— —

సదా కళంనామా

డాక్టరు అబ్దుల్‌గఫూర్ డెంటిస్టు అనగా పండ్లుకట్టు డాక్టరు యీపనిలో బహు ఘనత కెక్కినవారు వీరిపనిచూడవలసిన కాబిల్‌వున్న అనగా వీరివద్ద పండ్లు బహుయింపయినవి. వీరిపని బహునేర్పుతోటి చేయబడ్తుంది అనగా మనిషి అసలు పండ్లకు యీకట్టినపండ్లకు యింతమాత్రం భేదంవుండదు చొకగా నోటిలో సుల భముగా పెట్టుకోబడుతుంది శ్రమయేమీ అనిపించదు వీరు ౨౪ గంటలలో నాకు యీపండ్లు బహుయింపయినవి తయారుచేసియున్నారు. వీరికున్న స్నేహం మున్నెన్నదగినది. కావున వీరివద్ద పండ్లు కట్టించుకోవడంలో బహుసులభంగొప్ప లాభకరమని నెంచతగినది; నల్లగొండలో గొప్పగొప్ప హోదేదారులు వీరిపని మెచ్చి పండ్లు కట్టించుకొన్నారు. నేను సంతోషించినపని

లక్ష్మీనరసింహారావు

౧-౧-౪౪ పేష్కార్ పజీఫయాబ్, నల్లగొండ.

డాక్టర్
అబ్దుల్ గఫూర్
డి. డి. యస్. సి.
బాచులర్ క్వార్టర్సు, మోజ
జాహీ మార్కెట్టు ఎదట
హైదరాబాదు - దక్కను

పట్వారిపర్రాక్!

మహబూబునగరునుండి కొల్లాపూరు పోవు మార్గములో అప్పన్నపల్లి పిడిర దిలిపల్లి అనుమూడు గ్రామాలకలవు. ఈమూడిటికి ఒక పట్వారి ఇతనిపేరు నరసింగరావు ఇతడు చాలా ధర్మబుద్ధిగలవాడు. ప్రస్తుతము వృద్ధాప్యదశలోనున్నందున ఇప్పుడు ఇతనికుమారుడగు సత్యనారాయణరావు అధికారము చలాయించుచున్నారు. గాడ్గి గారి చెరువు గ్రామ కోటకర్ణమును క్రింద మాదిరుగా రొంగరలచేయుచున్నట్లు గ్రామాలలో దండోరా వేయించినాడు. ఈ సంగతి ఆటక కూడదని అలికిశ్వాసము మూడు ఏకురాళ్ళ ధాన్యము ఇవ్వవలసియుంటుందని హుకుం జారీచేసినారు పాపము రైతు భయపడి యీ నగరికి కట్లు మానుకన్నారు మా కీ కాన్వాలి కరణము, అధికారులు ఇతనికి కాబట్టి ఏమీ తెలపని నిరక్షరాస్యులగు సత్యమును తెల్పి ఏర్పాటుచేసుకొన్నారు.

— —

కేశంపేటసిలి

అధికారులఅక్రమపన్నులు

ఈకేశంపేటసిలి గ్రామము షాదనగరు సంస్థానములో చేరినది ఇచ్చటిగృహముల సంఖ్య (౪౫౦) ప్రజలందరు వేలవరకు ఉన్నారు. సంస్థానముగారి శిస్తు వసూలు చేయుచున్నది. ఇచ్చట పటిబుధవారము అంగడి సాగుచుండి అంగడికివచ్చెడి వ్యాపారస్తుల యొద్దనుండి ఏకమిదిఅణాలవరకు పన్నుల వసూలుచేయుటకై అధికారులు హుకుంజారీచేసినందున స్థానిక పోలీసు పటేలుగారు వసూలుచేయుచున్నారు. ఈ పన్నులను మిక్కిలి బాధగా వసూలుచేయుచున్నారు.

......

శ్రీ త్యాగరాజ మహోత్సవము

ఓరుగల్లు ౧౪. ౩. ౫.

శ్రీ తారణనామ సం॥ పుష్య బ॥ సప్తమి అష్టమి నవమీలకు సరియగు తేది ౫, ౬, ౭ జనవరి ౧౯౪౫ శుక్ర శని ఆదివారములలో ఓరుగల్లు శ్రీరామ లింగేశ్వరాలయమునందు శ్రీ త్యాగరాజ మహోత్సవములు జరుప బడును.

ఈ యుత్సవము ప్రథమ కార్యాలయము శ్రీ త్యాగరాజ కళానమితివారిచే గత వత్సరము జయప్రదముగా జరుపబడినవి. దాదాపు ౫౦౦ రూపాయిల వరకు పండిత సత్కారాదులకు ఖర్చు చేయబడినవి. మిగిలిన ధనముతో బీదలకు అన్న దానమును గూడ జేయబడినవి. ఈ సంవత్సరము యిచ్చట మెచ్చు చందాలను ప్రోగుచేసి స్థానిక స్థానికులను ఆహ్వానింప తీర్మానింపబడినది. ఉదారహృదయులగు వణిజశ్రేష్ఠులను పురప్రముఖులను యీ యుత్సవములలో పాల్గొని అత్యమిత మగా తోడ్పడి కళాభిమానమును వ్యక్తపరతురని తలంచుచున్నాము.

దాతాగయ్య ఆంధ్రుడు జీర్ణించి పతనోన్ముఖమగు శ్రీవ కర్ణాటక సంగీతమును పునరుద్ధరించుట యత్నించిన యీ మహావ్యక్తి జనవందృనము ఆంధ్రులందరును వార్షిక యుత్సవములు ప్రతి రాష్ట్రమున జరిపి తమ భక్తిని తెలుపుదురుగాక.

— —

వార్తాసంగ్రహం

పోతరాజు దేశమునుండి ప్రతిదిన బొంబాయికి వచ్చి హిందూస్తానంలో తెలియవచ్చిన ఒక పోలుగాడు ఇద్దరు పోలీసులుగా కోల్పాపురము ప్రాంతములో రైలులో ప్రయాణం చేస్తూ ఒక హిందూస్తాన ప్రయాణికుని సొంకటగా పట్టించినారు పోలీసు గారు ఆ బుద్ధిమంతులను పట్టుకొన్నారు.

— —

ఆంధ్రులచరిత్రము.

మూడవభాగము

గ్రంథకర్తః చరిత్ర బ్రహ్మచిలుకూరి వీరభద్రరావుగారు, చక్కని గ్లేజు కాగితముపై ముద్రింపబడి రంగులబొమ్మలతో క్యాలికో బైండు చేయబడినది. ఈ గ్రంథము పోస్టేజీ గాక కొంది ప్రతులు మాత్రమే మిగిలెను.

వెంకయ్యగారు. ఇతిహాససంగ్రహ గ్రంథమాల ఉండవల్లి, కిత్తు గోదావరిజిల్లా

అమ్మకమునకు సిద్ధము

1945
1354 - 55 హైదరాబాదు

స్టేటుడైరీ

వెల రు. 2-4-0 — పోస్టుఖర్చులు ప్రత్యేకము

శ్రీ రమా బుక్ డిపో

సికిందరాబాదు

నిజాంరాష్ట్ర

ఆంధ్ర సారస్వత పరిషత్తు

ద్వితీయ మహాసభ — ఓరుగల్లు

తేదులు- తారణ పుష్య శు॥ ౧౪, ౧౫, ౧౬ గురు శుక్ర శనివారములలో (డిసెంబరు ౨౮, ౨౯, ౩౦) ౨౫, ౨౬, ౨౭, బహమన్ ౧౩౫౪ఫ ఉదయరాజు రాజేశ్వరరావుగారి భవనములో, మట్టెవాడ—వరంగల్

సభాధ్యక్షులు- సురవరము ప్రతాపరెడ్డిగారు

ఓరుగల్లు కోటలో కవిసమ్మేళనము

సాహిత్య, చారిత్రక, వైజ్ఞానిక, సమావేశములు అందరు పాల్గొన ప్రార్థన

— ఆహ్వానసంఘము

నేటిరాత్రి

అత్యద్భుత తెలుగు సాంఘిక చిత్రము

పతిభక్తి

(తెలుగు)

తారాగణము

పి. యస్. శ్రీనివాసులు

టి. కాంతాదేవి

అపూర్వ తరుణము — మరల దొరుకదు

ఆర్గోస్ టాకీస్

ప్రతిదినము రెండుఆటలు 5.30 రాత్రి 10 ఘంటలకు

Khan and Sons

దిరాయల్ హొటల్

ఫోన్నం. 3462

హైదరాబాదు దక్కను

Khanand Sons

... Editor ...